
స్వామితో పెట్టుకుంటే పుట్టగతులుండవు



వేంకటేశ్వరస్వామితో రాజకీయాలు చేస్తే మీకు పుట్టగతులుండవు. వీఐపీ బ్రేక్ నుంచి సేవా టిక్కెట్ల వరకు వైసీపీ హయాంలో ఎన్నో అక్రమాలు జరిగాయి. గతంలో ఈవోగా ఉన్న ధర్మారెడ్డి టీటీడీని అడ్డు పెట్టుకుని ఢిల్లీలో ఏ స్థాయిలో పైరవీలు చేశారో అందరికీ తెలుసు. నీ ప్రియశిష్యుడిగా చెప్పుకొన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి రేషన్ వాహనాల్లో వేలకొద్దీ తిరుమల లడ్డూలు తీసుకెళ్లి పంచినప్పుడు తప్పనిపించలేదా కరుణాకర్‌రెడ్డి. పింక్ డైమండ్ పేరిట గ్లోబెల్స్ ప్రచారం చేశారు. స్వామి ప్రసాదాల్లో కల్తీ నెయ్యి మీ హయాంలోనే జరిగింది కదా? ఇప్పుడు నువ్వు నీతులు మాట్లాడుతున్నావా? తన సొంతఖర్చులతో నీళ్ల బాటిల్ కొనే టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై అవాకులు చెవాకులు పేలడం విడ్డూరంగా ఉంది.

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. తిరుపతిరూరల్‌లో విలేకరుల సమావేశంలో ..

టీటీడీని రాజకీయాలకు వాడుకోవద్దు



టీటీడీని కించపరచి, రాజకీయ అవసరాలకు వాడుకున్న వారు సుఖపడినట్లు చరిత్రలో లేదు. టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడిపై బురద చల్లిన పత్రిక, చానల్‌పై ఆయన పరువునష్టం దావా వేస్తే మీకొచ్చిన నష్టం ఏంటి? టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన భూమన మంచి సలహాలు ఇవ్వాలే కానీ, ఇలా దిగజారి ప్రవర్తించడం సరికాదు. బీఆర్ నాయుడు వచ్చాకే గోశాలలో గోవులు చనిపోయాయి, వైకుంఠ ద్వార దర్శన టిక్కెట్ల జారీలో భక్తులు మరణించారని చెప్పడం ఎంత వరకు సబబు? భూమన ఛైర్మన్‌గా ఉన్న సమయంలో పోటులో మంటలు రాలేదా? టీటీడీ సూపరింటెండెంట్ రైలు కింద పడి మరణిస్తే మీరు పట్టించుకున్నారా? అపశృతులు గురించి మీరు మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. రాజకీయ విమర్శలు చేయాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిది కాదు.

- తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

బక్క చిక్కుతున్న రొయ్య!



ఆరోగ్య వంతమైన వేనామి తల్లి రొయ్య



టైగర్ తల్లి రొయ్య

రొజులు గడిచినా 'కౌంట్'రాక నష్టపోతున్న ఆక్వా రైతులు

మిక్సింగ్ సీడే కారణమంటూ ఆరోపణలు


రొయ్య బక్క చిక్కుతోంది. సీడ్ సరిగా లేకపోవడం, కొందరు హేచరీల వాళ్ల మిక్సింగ్ సీడ్ వల్ల 60 రోజులకు వంద కౌంట్‌కు రావాల్సిన రొయ్యపిల్లలు.. 80 రోజులైనా 120 కౌంట్‌కు కూడా రావడం లేదు. దీనివల్ల అదనంగా రొయ్యకు మేత, బరువు పెరగకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఒకటిలో.. 8వ నెంబరు సీడ్ కలపడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు అంటున్నారు.

- కోట, ఆంధ్రజ్యోతి



కోట మండలంలో పెరుగుదల లేకనే రొయ్యలను పట్టేస్తున్న రైతులు

రొయ్యల సాగుతో ఏడాది కిందటి వరకు ధరలు రాక, వ్యాధుల బారినపడి రొయ్యలుచని పోతూ, ఆక్వా రైతులు నష్టపోయారు. ఈ ఏడాది ప్రారంభదశలో కొంత ఊరట వచ్చినా.. మిక్సింగ్, నాసిరకం సీడ్‌తో నష్టపోతున్నారు. ఒక్కసారిగా తల్లిరొయ్య రేటుపెరిగిపోయిందంటూ హేచరీలు బలహీనంగా ఉండి.. ఆరోగ్యవంతంగా లేని రొయ్యలను మార్కెట్‌లోకి వదులుతుండటంతో ఆక్వా రైతులు విలవిలలాడిపోతున్నారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలో వంద రొయ్యల హేచరీలు ఉండగా, అందులో కోట, వాకాడులలో 18 ఉన్నాయి. ఆయా హేచరీలకు అమెరికాలోని మియామీ, మెక్సికో దేశాల నుంచి తల్లి రొయ్యలు (బ్రోడర్) దిగుమతి అవుతాయి. ఆయా దేశాల నుంచి చెన్నైకు చేరుకొనే తల్లి రొయ్యలను నెల పాటు క్వారంటైన్‌లో ఉంచుతారు. ఆ తర్వాత హేచరీలకు సరఫరా చేస్తారు. ఇదే తల్లి రొయ్య (వెనామి) గతంలో 7 వేలు పలకగా, ప్రస్తుతం 10వేలు (92 డాలర్లు) పలుకుతుంది. హేచరీల యజమానులు ఈ తల్లి రొయ్యలను తీసుకొచ్చి రొయ్యపిల్లలను ఉత్పత్తి చేస్తుంటారు. ఒక తల్లి రొయ్య నుంచి 6 నెలల పాటు 5 సార్లు రొయ్య పిల్లలను ఉత్పత్తి చేస్తారు. ఒక్కో దఫా.. ఒక తల్లి రొయ్య 3 లక్షల నుంచి 4 లక్షల వరకు రొయ్యపిల్లలను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రకారం.. ఉత్పత్తిఅయిన రొయ్య పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటాయి. అయితే హేచరీల యజమానులు పెరిగిన తల్లి రొయ్య ధరలు.. రైతుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని 6 నెలల వరకే ఉత్పత్తి చేయాల్సిన తల్లి రొయ్యల నుంచి 8 నెలల వరకు బలహీనమైన, ఆరోగ్యవంతంగాలేని రొయ్యలను ఉత్పత్తి చేస్తున్నారు. అలా ఉత్పత్తి అయిన రొయ్య పిల్లలను మొదటి నెలలో ఉత్పత్తి అయిన రొయ్యపిల్లలతో మిక్సింగ్ చేసి రైతులకు విక్రయాలు చేస్తున్నారు. అంటే.. ఒకటో నెంబరులో 8వ నెంబరు సీడ్ (రొయ్య పిల్లలు) కలిపి అమ్ముతున్నారు. దీనివల్ల 60 రోజులకు వంద కౌంట్‌కు రావాల్సిన రొయ్యపిల్లలు.. 80 రోజులైనా 120 కౌంట్‌లకు కూడా రావడం లేదు. దీనివల్ల అదనంగా 20 రోజులపాటు మేత వేసినా.. సరైన కౌంట్ రాక ఆక్వా రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలోనూ కొన్ని హేచరీల నుంచి వచ్చే సీడ్ సక్రమంగా లేదని, రొయ్య పిల్లల్లో పెరుగుదల లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుదల లేకుండానే రొయ్య పిల్లలను పట్టేసి నష్టానికి అమ్ముకుంటున్నారు. ఆంధ్రా హేచరీల కన్నా తమిళనాడు, పాండిచ్చేరి, ఒడిశా రాష్ట్రాల్లోని హేచరీలలో ఎక్కువగా రొయ్యల సీడ్ మిక్సింగ్ జరుగుతుందన్న ఆరోపణ లున్నాయి. దీంతో రొయ్యల గుంటల్లో లక్షల్లో పోసిన సీడ్ (రొయ్యపిల్లలు) వేలల్లోకి రావడం, పెరుగుదల లేకపోవడంతో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లోని ఆక్వారైతులు లబోదిబోమంటున్నారు.



బొమ్మల 'కొలువు'

'చవితి' పూజల కోసం వివిధ ఆకృతులు, కళారూపాలతో తిరుపతిలోని బొమ్మల క్వార్టర్సలో వినాయక ప్రతిమలు సిద్ధమవుతున్నాయి.

8

తిరుమలలో నాగచైతన్య, శోభిత



తిరుమల, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. హీరో అక్కినేని నాగచైతన్య, శోభిత దూళిపాళ్ల దంపతులు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, కన్నడ నటి తార, సౌమ్య రెడ్డి ఆలయంలోకి వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు నాగచైతన్య దంపతులను చూసేందుకు పలువురు అభిమానులు ఉత్సాహం చూపారు.



30 నుంచి 50 పడకలకు

నారావారిపల్లె ప్రభుత్వాస్పత్రి స్థాయి పెంచుతూ మంత్రిమండలి నిర్ణయం

తిరుపతి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన చంద్రగిరి మండలం నారావారిపల్లిలో ప్రభుత్వాసుపత్రి స్థాయి పెరిగింది. ఆ మేరకు గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రిమండలి నిర్ణయించింది. ఏపీ వైద్య విధాన పరిషత్ నియంత్రణలో నడుస్తున్న ఈ ఆస్పత్రి ఇప్పటి వరకూ 30 పడకల స్థాయిలో వుంది. అయితే దాన్ని 50 పడకల స్థాయికి పెంచడంతో పాటు పోస్టుల మంజూరులో ఆర్థిక చిక్కులు ఎదురు కాకుండా ఇప్పటికే మంజూరైన పోస్టుల స్థానంలో 18 అదనపు పోస్టులను సృష్టించేలా వైద్యారోగ్య శాఖ చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. కాగా నారావారిపల్లి ఆస్పత్రి స్థాయి పెంపు వల్ల చంద్రగిరితో పాటు పాకాల, పులిచెర్ల, చిన్నగొట్టిగల్లు తదితర చుట్టుపక్కల మండలాలకు చెందిన సుమారు 56 వేల మంది వైద్యారోగ్య సేవలు పొందనున్నారు.

నేడు పుంగనూరుకు కృష్ణాజలాలు

- మదనపల్లెలో హారతిచ్చి స్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



చిప్పిలి వద్ద కృష్ణా జలాలకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పుంగనూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పడమటి ప్రాంత రైతులు చాలాకాలంగా ఎదురుచూస్తున్న కృష్ణాజలాలు శుక్రవారం నుంచి పరవళ్లు తొక్కనున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన హంద్రీనీవా ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరుగులు తీశాయి.సీఎం, జలవనరుల శాఖమంత్రి పనులను పర్యవేక్షించడంతో అధికారులు పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేశారు. రూ.530 కోట్లతో 265 కిలోమీటర్ల కాల్వ విస్తరణ, అభివృద్ధి పనులు చేసినట్లు హంద్రీనీవా ప్రాజెక్టు ఎస్ఈ విఠల్‌ప్రసాద్ వివరించారు.కాల్వల హెచ్చుతగ్గులను సమం చేయడం, సిమెంట్ లైనింగ్, బెడ్ వర్క్, లిఫ్ట్ పనులు, కాల్వ విస్తరణ పనులు చేపట్టామన్నారు. కాల్వ గట్టుపై వాహనం వెళ్లేలా దారి ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల జిల్లా మాల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద కృష్ణా జలాలను గత నెల 17వ తేదిన సీఎం చంద్రబాబు హంద్రీనీవా కాల్వలకు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ నీళ్లు ఇటీవల అనంతపురం జిల్లా చెర్లోపల్లె రిజర్వాయర్‌కు,అక్కడినుంచి గురువారం మదనపల్లె మండలం చిప్పిలి వద్దకు చేరుకున్నాయి.ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు.మదనపల్లె పట్టణ ప్రజలకు తాగునీరు అందించే రెండు సమ్మర్ స్టోరేజి ట్యాంకుల మొరవల నిర్మాణానికి రూ.14కోట్లతో ప్రతిపాదనలు పంపారని, నిధులు మంజూరు కాగానే దాహార్తి తీరుస్తామన్నారు. కాగా రాత్రి 9-30 గంటలకు మదనపల్లె నవోదయ పాఠశాల వద్దకు కృష్ణాజలాలు చేరాయి. శుక్రవారం ఉదయం పుంగనూరు మండలం ఈడిగపల్లె, నేతిగుట్లపల్లెకు చేరుకుంటాయని ఎస్ఈ విఠల్‌ప్రసాద్ తెలిపారు. చెర్లోపల్లె రిజర్వాయర్ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల కాగా కాల్వల్లో 250 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నాయన్నారు.350 క్యూసెక్కుల సామర్థ్యం వున్న హంద్రీనీవా కాలువలో గంటకు రెండు కిలోమీటర్ల వేగంతో నీరు ప్రవహిస్తోందన్నారు. ఈనెల 26వ తేదీలోపు కుప్పం సమీపంలోని పరమసముద్రం చెరువుకు నీరు చేరుకుంటాయన్నారు.పుంగనూరు నియోజకవర్గంలోకి హంద్రీనీవా కాల్వల ద్వారా కృష్ణాజలాలు ప్రవేశించడం సంతోషకరమని టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.ఎన్నికల హామీని చంద్రబాబు నెరవేర్చడంతో ప్రజలకు ఇక తాగు, సాగునీటి కష్టాలు తీరినట్టేనన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు ఛైర్మన్‌గా దాసరి శ్రీనివాసులు

- బొమ్మదేవర వెంకటసుబ్బారావు స్థానంలో నియమించిన ప్రభుత్వం

తిరుపతి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు ఛైర్మన్‌గా దాసరి శ్రీనివాసులు నియమితులయ్యారు. తిరుపతికి చెందిన ఆయన బీజేపీలో కొనసాగుతున్నారు. గతేడాది జనవరి 10వ తేదీన ట్రస్టు ఛైర్మన్‌గా నియమితులైన బొమ్మదేవ వెంకట సుబ్బారావు పదవీకాలం వచ్చే ఏడాది జనవరి దాకా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆయన స్థానంలో దాసరి శ్రీనివాసులును నియమించింది. దీంతో బొమ్మదేవర వెంకటసుబ్బారావు పదవీకాలాన్ని ప్రభుత్వం అర్ధంతరంగా రద్దు చేసినట్టయింది. కొత్తగా నియమితులైన దాసరి శ్రీనివాసులు ట్రస్టు ఛైర్మన్‌గా రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ కార్యదర్శి జి.జయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ పరిధిలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టును 2015లో ఏర్పాటు చేసింది. దీనికి వివిధ ఆలయాల నుంచీ కామన్ గుడ్ ఫండ్ ద్వారా నిధుల కేటాయింపు జరుగుతోంది.హిందూ ధర్మాన్ని, ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సాంప్రదాయాలను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం ఈ ట్రస్టు ఏర్పాటు ఉద్దేశాలు.

వెంకన్నకు వేడుకోలు

- తలనీలాలు సమర్పించి శ్రీవారిమెట్టు చిరువ్యాపారుల నిరసన



తలనీలాలు సమర్పిస్తున్న చిరు వ్యాపారులు

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం ఏడాదిగా దీక్ష చేస్తున్నా టీటీడీ అధికారుల్లో స్పందన లేకపోవడంతో నిరశన దీక్షకు దిగాల్సి వస్తుందని శ్రీవారి మెట్టు చిరు వ్యాపారులు స్పష్టం చేశారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదుటనున్న దీక్షా శిబిరంలో గురువారం 'వెంకన్నకు వేడుకోలు' పేరుతో తలనీలాలు సమర్పించి, తిరునామాలు ధరించి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ ఎక్కడో పులి వస్తుందనే పేరుతో చిరు వ్యాపారులపై కక్ష సాధింపులకు దిగడం దారుణమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పీ4 పేరిట బంగారు కుటుంబాలను తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్న సీఎం ఏడాదికిపైగా ఉపాధి కోల్పోయిన ఈ 30 కుటుంబాల గురించి ఆలోచించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, టి.సుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, చిరువ్యాపారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారిమెట్టు చిరు వ్యాపారుల సంఘం నాయకులు మధు, చిట్టిబాబు, యుగంధర్, గణేష్, రాంబాబు, రామ్మూర్తి, మల్లి, నరసింహులు, ప్రకాష్, సోనూ, పెంచులయ్య, మునెయ్య, చిరంజీవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేర్‌టేకరే హంతకుడు

- 8 గ్రాముల కమ్మల కోసం వృద్ధురాలి హత్య
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, పోలీసులు - ధనలక్ష్మి (ఫైల్ ఫొటో)

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి అతడు కేర్‌టేకర్. ఏడాదిగా ఆ ఇంట్లో వాళ్లతో బాగా ఉంటూ, నమ్మకం పెంచుకున్నాడు. ఎనిమిది గ్రాముల కమ్మల కోసం ఆ ఇంట్లోని వృద్ధురాలిని హతమార్చాడు రవి. ఇతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతికి చెందిన షణ్ముగం కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఇతడి కుమారుడు శివ ఆనంద్ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తన తండ్రి కోసం ఇటీవల తిరుపతి- రేణిగుంట రోడ్డులోని సీపీఆర్ విల్లాస్‌లో ఒక ప్లాటు కొన్నారు. తండ్రికి కేర్‌టేకర్ కోసం విజయవాడలోని ఒక ఏజెన్సీని సంప్రదించారు. విజయవాడ సమీపంలోని తిరువూరుకు చెందిన రవిని ఆ ఏజెన్సీ ఏడాది క్రితం ఎంపిక చేసి తిరుపతికి పంపింది. ప్రతినెలా రవికి రూ.24,000 జీతం చెల్లిస్తుండగా, ఇందులో ఏజెన్సీ రూ 9,000 పట్టుకుని 15,000 ఇచ్చేవారు. ఈ జీతం చాలదని రవి ఆగిపోవడంతో.. శివ ఆనంద్ నేరుగా అతడినే సంప్రదించి నెలకు రూ.22 వేల జీతం ఇస్తామని ఒప్పించారు. అప్పటి నుంచి షణ్ముగంకు అవసరమైన సేవలు చేస్తున్నాడు. షణ్ముగం సోదరి ధనలక్ష్మి కూడా కొంతకాలంగా వీరితో ఉంటున్నారు. కాగా, వర్క్ ఫ్రం హోం చేస్తున్న శివ ఆనంద్‌కు కంపెనీ నుంచి ఫోన్ చేసి హైదరాబాదులోని మీటింగ్‌కు రావాలని పిలిచారు. దీంతో బుధవారం సాయంత్రం అతడు వెళ్లిపోయారు. ఆ రాత్రి దివానాపై నిద్రిస్తున్న శివ ఆనంద్ మేనత్త ధనలక్ష్మి(73) చెవిలో ఉన్న దాదాపు 8 గ్రాముల బంగారు కమ్మలు కాజేయాలనే దురాశతో రవి ఆమె హత్యకు పథకం వేశాడు. అర్ధరాత్రి సమయంలో ఆమె గొంతుకోసి బంగారు కమ్మలు లాక్కొన్నాడు. తాను ధరించిన దుస్తులు అక్కడే మరో దుస్తులు వేసుకుని పరారయ్యాడు. గురువారం ఉదయం ఇంటికొచ్చిన పనిమనిషి బుజ్జమ్మ.. అక్కడి దృశ్యాన్ని చూసి ఆందోళన చెందారు. వెంటనే శివ ఆనంద్‌కు ఫోన్ చేసి చెప్పగా.. అతడు అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ భక్తవత్సలం, సీఐ రాంకిషోర్, ఎస్ఐలు నాగార్జున రెడ్డి, లోకేష్‌బాబు, వేలి ముద్రల నిపుణులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంట్లో పనిచేస్తున్న కేర్‌టేకర్ ఈ హత్యకు ఒడి గట్టినట్లు సీసీ పుటేజీల ద్వారా గమనించారు. రక్తం మరకలున్న రవి దుస్తులను సీజ్ చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

అంగన్‌వాడీ వర్కర్ల నిరసన


చిన్న గొట్టిగల్లులో డీటీకి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

చంద్రగిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, వేతనం పెంచాలని కోరుతూ గురువారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద అంగన్‌వాడీ వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయచంద్రలు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా పనిభారం పెరిగి అంగన్వాడీ వర్కర్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో చేసిన వేతన ఒప్పందం అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ యుగంధర్, కో కన్వీనర్ వాణి, అంగన్వాడీనాయకురాలు నాగరత్నమ్మ, పద్మజ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పాకాల: మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు కొత్త ట్యాబ్ లు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు మధుసూదన్‌రావ్, దామలచెరువు అంగన్వాడీ యూనియన్ నాయకులు రజనీ, ధనలక్ష్మీ, ఉష, శశికళ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండల డిప్యూటీ తహసీల్దారుకు అంగన్‌వాడీ కార్యకర్తలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. వివిధ రకాల యాప్‌లన్నింటినీ ఒకే యాప్‌గా మార్చి ఇవ్వాలన్నారు.

చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సుదర్శన ప్రసాద్

పాకాల, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి పురస్కరించుకొని విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ సుదర్శన ప్రసాద్, తహసీల్దార్ సంతోష్‌సాయి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణ వీధుల్లో విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విగ్రహాల ప్రతిష్ట నుంచి నిమజ్జనం వరకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు వినియోగించుకోవాలని, టపాకాయలు పేల్చరాదని, డీజె సౌండ్లు అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేయరాదన్నారు. నిబంధనలు అతిక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్సై హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాల తనిఖీ


గౌరవ వందనం స్వీకరిస్తున్న గౌరీశంకర్

చంద్రగిరి, ఆగస్టు, 21(ఆంధ్రజ్యోతి): స్థానిక పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలను జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీశంకర్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో సదుపాయాలను, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎన్‌సీసీ విద్యార్థులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, విద్యార్థి మిత్ర కిట్ల నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. డిజిటల్ తరగతులను పరిశీలించారు. జిల్లా సమగ్ర శిక్ష అధికారులు గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పుష్పలత, మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి, భాస్కర్ బాబు, ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి: ఎస్ఎఫ్ఐ


ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

చంద్రగిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. చంద్రగిరిలో ప్రభుత్వ హాస్టల్ సమస్యల కారణంగా జూనియర్ కళాశాల అడ్మిషన్లు తగ్గిపోయాయన్నారు. ఎస్సీ హాస్టల్‌కు స్థలం కేటాయించినప్పటికీ సొంత భవనాలు నిర్మించకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ భవనాల్లో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముకేశ్, చందు, రఘు, తేజ, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి


మాట్లాడుతున్న ముత్తం ప్రభాకర్

భాకరాపేట, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఖాతాదారుల బ్యాంకు లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ అన్నారు. చిన్నగొట్టిగల్లు సింగిల్ విండో కార్యాలయంలో డీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని సులభతర లావాదేవీలను వినియోగించుకోవాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ పథకాలు, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్న పథకాలు, సామాజిక భద్రతా పథకాలు అయిన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, అటల్ పెన్షన్ యోజన పథకాలపై అవగాహన కల్పించారు. డీసీసీ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, సొసైటీ సీఈవో జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

ఒంటరిగా పంట పొలాల వైపు వెళ్లొద్దు

భాకరాపేట, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): భాకరాపేట, దేవట్లవారిపల్లె, గాండ్లపల్లె, ఈదల చెరువుపల్లె గ్రామాల వైపు ఒంటరి ఏనుగు వచ్చే అవకాశం ఉందని, రాత్రి పూట రైతులు ఎవరూ ఒంటరిగా పంట పొలాలవైపు వెళ్లవద్దని అటవీశాఖాధికారులు సూచించారు. పశువులు, మేకల కాపరులు కూడా ఏనుగు ఈ ప్రాంతం నుంచి వెళ్లేంత వరకు అడవిలోకి వెళ్లకూడదన్నారు. ఏనుగు జాడ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

పాముకాటుతో ఒకరి మృతి


గంగాధర్ మృతదేహం

కేవీబీపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓళ్లూరు ఎస్టీకాలనీకి చెందిన గంగాధరం(40)పాముకాటుతో మరణించాడు. ఎస్ఐ నరేష్ కథనం మేరకు.. బుధవారం రాత్రి వర్షం వస్తుండ డంతో అతడు పనిచేస్తున్న రైతు పొలంలో సజ్జ పంటపై టార్పలిన్ పట్ట కప్పేందుకు వెళ్లాడు. అక్కడే ఉన్న పాము కాటేసింది. గంగాధరం తన బంధువులకు ఫోన్‌చేసి పాము కాటువేసిందని చెప్పడంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

వైభవంగా సాయిబాబా ఆలయ కుంభాభిషేకం

కేవీబీపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళత్తూరు గ్రామంలో వెలసిన శ్రీషిరిడీ సాయి బాబా ఆలయ పుష్కర కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు చేయించుకుని మొక్కులు చెల్లించారు. సాయి సేవా ట్రస్టు వారు మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్నదానం చేశారు. టీడీపీ సత్యవేడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, మండల టీడీపీ నాయకులు రామాంజులనాయుడు, గోపీనాథరెడ్డి, మునస్వామియాదవ్, బీజేపీ మండలాధ్యక్షుడు గోవర్ధన్, పిచ్చా టూరుకు చెందిన పద్మనాభరాజు తదితరుల సాయిబాబాకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయి ట్రస్టుకు చెందిన మధురెడ్డి శంకర్‌రెడ్డికి షిరిడిసాయి జ్ఞాపికను అందజేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఎస్‌కేవీ ఎంటర్‌టైన్‌మెంట్ భక్తిరంజని ప్రదర్శన ఆకట్టుకుంది. అఖిల్, జనసేన మండలాధ్యక్షుడు థామస్, మనోహర్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ఆందోళన



టవర్ క్లాక్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

చంద్రగిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఆటో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, కేవై రాజాలు మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించడం సంతోషమని, అయితే తద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి రవి, సీపీఐ నాయకులు పురుషోత్తంరెడ్డి, ఏపీ బాల, వాణి, ప్రమీల, బాలకృష్ణ, బాబు, వీరయ్య, రమణయ్య, దేవేంద్ర, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి చర్యలు


మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

తిరుచానూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): దామినేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం(పీహెచ్‌సీ) అభివృద్ధిపై గురువారం డెవలప్‌మెంట్ కమిటీ సమావేశమైంది. ఇన్వర్టర్, సీసీకెమెరాల కొనుగోలు, ప్రధాన ద్వారం వద్ద గేటు, పనిచేసే కార్మికులకు జీతాలు పలు అంశాలపై చర్చించింది. రూ.1.55కోట్ల మేర పనులకు ఆమోదం తెలిపింది. ఎంపీపీ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, వైద్యులు సుకన్య, ఉదయశ్రీ, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

తరగని సంపద జ్ఞానం


జ్యోతి వెలిగిస్తున్న చైర్మన్ మన్నెం రామిరెడ్డి, ప్రొఫెసర్ వాసుదేవరావు తదితరులు

తిరుపతి రూరల్, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): జ్ఞానమనేది తరగని సంపదగా నిలచిపోతుందని తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ వి.వాసుదేవరావు పేర్కొన్నారు. కరకంబాడీరోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం కోర్సుల్లో చేరిన విద్యార్థులకు గురువారం ఓరియెంటేషన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు ఆధునిక సాంకేతికతని అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర, సెక్రటరీ రామసుబ్బారెడ్డి, వివిధ విభాగాల హెడ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పుస్తక వ్యాపారి ఇంట్లో చోరీ

● 20 గ్రాముల బంగారు నగల అపహరణ

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక పల్లెవీధిలోని ఒక పుస్తక వ్యాపారి ఇంట్లో గురువారం దొంగలుపడ్డారు. 20 గ్రాముల బంగారు నగలు అపహరించుకెళ్లారు. వెస్ట్ సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. పకాశం రోడ్డులో పుస్తకాల వ్యాపారం చేస్తున్న శ్రీనివాసులు పల్లెవీధిలో కాపురమున్నారు. రోజూ ఇంటి తలుపులు వేసుకుని భార్యతో కలసి దుకాణం వద్దకు వెళతుంటారు. దీన్ని గమనించిన దొంగలు గురువారం నకిలీ తాళాలతో తలుపులు తీసి బీరువాలో ఉన్న 20 గ్రాముల బంగారు నగలు అపహరించుకెళ్లారు. సాయంత్రం ఈ విషయాన్ని గమనించి వెస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యువతి ఆత్మహత్య


శిరీష (ఫైల్ ఫొటో)

తిరుపతి (నేరవిభాగం), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఒంటరి జీవితం, ఆర్థిక సమస్యలు భరించలేక దండు శిరీష (24) ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపిన ప్రకారం.. వాయల్పాడు మండలం కంభంవారిపల్లెకు చెందిన దండు శ్రీనివాసులు, కళావతి దంపతులకు గణేష్, శిరీష సంతానం. శిరీషకు 2018 ఫిబ్రవరి 14న కర్ణాటక రాష్ట్రం, ముల్బాగల్ తాలూకా, వడ్డేపల్లికి చెందిన ఎ.శివకుమార్‌తో వివాహమైంది. వీరికి రోహిక అనే పాప ఉంది. కుటుంబ సమస్యలు, మనస్పర్థలతో రెండేళ్ల కిందట విడాకులు తీసుకున్నారు. గత ఏడు నెలలుగా తిరుపతి రూరల్ మండలం హరిపురం కాలనీలో తన కుమార్తెతో కలిసి ఉంటూ శిరీష.. నర్సింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో బుధవారం తన కుమార్తెను తల్లిదండ్రుల వద్ద వదిలి వచ్చిన ఆమె.. గురువారం సాయంత్రం 6.10 గంటలకు సోదరుడు గణేష్‌కు ఫోను చేసింది. జీవితంపై విరక్తి వచ్చిందని, చనిపోతానని తెలిపింది. అతడు లీలా మహల్ నుంచి హరిపురం కాలనీలోని ఆమె ఇంటికి వెళ్లే సరికి తలుపులు మూసి ఉన్నాయి. వీరి బంధువు కుమార్, ఇంటి యజమానితో కలిసి తలుపులు బలవంతంగా తెరిచి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఉంది. వెంటనే రుయాస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపారు.

ఆటో ఢీకొని విద్యార్థికి గాయాలు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పల్లమాల ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి విద్యార్థి పాండును రోడ్డు దాటుతుండగా గురువారం ఆటో ఢీకొంది. అతడికి గాయాలయ్యాయి. పాండుకు ప్రాథమిక చికిత్స అందించి శ్రీకాళహస్తిలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

కొంగల కోలాహలం



ఇదేదో సూళ్లూరుపేట, నేలపట్టు, దొరవారి సత్రం ప్రాంతాల్లోని పక్షుల సందడి కానేకాదు.. తిరుపతి నగర శివారు తిమ్మినాయుడుపాళెం సమీపాన పొలాల్లో కొంగల కోలాహలం. వరి కోతలు పూర్తయిన ఖాళీ పొలాల్లో ఆహారాన్వేషణకు ఇలా గుంపుగా కలియ తిరుగుతున్నాయి. ఎగురుతూ..నేల వాలుతూ రెక్కల విన్యాసం చేస్తూ ..చూపరులకు ఆహ్లాదం పంచుతున్నాయి.

-తిరుపతి అర్బన్,ఆంధ్రజ్యోతి

అధ్వాన రహదారులపై అవస్థలు


బురదమయంగా మారిన మట్టిరోడ్డు


గతుకులమయంగా మారిన సిమెంటు రోడ్డు

తిరుపతి రూరల్, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): గాంధీపురం పంచాయతీ పరిధిలోని పలు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. కలిశం బిల్డింగ్‌ని ఆనుకుని ఉన్న వీధిలోని సిమెంటు రోడ్డు కంకర తేలి గతుకులమయంగా మారింది. గంగమ్మగుడి మార్గంలో రోడ్డు పల్లంగా మారింది. వర్షపు నీరు రోజుల తరబడి నిలిచి పోతోంది. బురద మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. నిల్వచేరుతున్న నీరులో దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల బారిన పడుతున్నామని, దీనిపై పలుమార్లు పంచాయతీ పాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ధనలక్ష్మినగర్‌లో రోడ్డుపక్కనే వ్యర్థాలను పడేస్తున్నారు. ఫాగింగ్ చేయాలని, వీధుల్లో బ్లీచింగ్ చల్లడం వంటివి చేయాలని వారు కోరుతున్నారు. పంచాయతీలోని పలు కాలనీలో పగలు, రాత్రులు వీధికుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయని, అటువైపు వేళ్లే వాహనదారులు, పాదాచారులపై దూకుతున్నాయని అంటున్నారు. చెత్తసేకరణ వాహనాల డీజల్ కోసం నిధులు ఇవ్వని కారణంగా మూడు రోజులుగా ధనలక్ష్మి నగర్‌లో చెత్తని తరలించలేదని తెలిసింది. శానిటరీ ఇన్‌చార్జి(సెక్రటరీ) లతశ్రీ మాట్లాడుతూ చెత్తతరలింపునకు సత్వరమే చర్యలు చేపడుతున్నామన్నారు.

గ్రామాల్లో దొంగ ఓట్లు గుర్తించండి : ఎమ్మెల్యే నాని


నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుచానూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో 30వేలు దొంగ ఓట్లు ఇంకా ఉన్నాయని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం రఘున ధ్‌రిసార్ట్స్‌లోని టీడీపీ కార్యాలయంలో నియోజకవరంలోని బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలతో ఆయన సమీక్ష నిర్వహించారు. రూరల్ మండలంలో అత్యధికంగా ఫేక్ ఓటర్లు ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామస్థాయిలోని నాయకులు స్పందించి దొంగ ఓట్లు గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. దొంగ ఓట్లను గుర్తించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు ఆయన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు భూమన కరుణాకరరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిపై కొట్టుకు పోయిన వంతెనలను నిర్మాణాలకు టీటీడీ నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబును కోరగా సున్నితంగా తిరస్కరించారన్నారు. మీలాగా స్వామివారి సొమ్ముతో అక్రమాలకు పాల్పడలేదని కరుణాకర్‌రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. టీటీడీలో ఇంకా కొంతమంది భూమన అనుచరులు కొనసాగుతున్నారన్నారు. ప్రక్షాళన చేయాలన్నారు. తిరుచానూరు వద్ద కరుణాకర్‌రెడ్డి ఆక్రమించారన్నారు. కొన్ని కాగితాలు కాల్చేశారన్నారు. నార్త్ ఆర్కాడు నుంచి ఆ రికార్డులను తెప్పిస్తామన్నారు. ప్రభుత్వ భూములపై విచారణ జరుగుతోందన్నారు. టీడీపీ నాయకులు ఈశ్వరరెడివ్వ, తిరుమలరెడ్డి, నాగరాజునాయుడు, చిన్నబాబు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు సరికాదు

● భూమనకు ఎమ్మెల్యే మురళీమోహన్ హితవు

తిరుపతి(ఎంఆర్‌పల్లె), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీటీడీ. బీఆర్‌నాయుడు గురించి భూమన మాట్లాడటం చేపల విక్రేత మల్లెపూలు కంపు అన్నట్లుంది అని ఎద్దేవా చేశారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన చదలవాడ కృష్ణమూర్తిది బేదారుకు ఎక్కువ అటెండర్‌కు తక్కువ అని భూమన అన్నారంటే దఫేదారు, స్వీపర్లు అంటే చులకనా అని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు చేయాలే తప్పా వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. నగర డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ మాట్లాడుతూ గతంలో జిరాక్సు షాపు పెట్టుకున్న భూమన కరుణాకర్‌రెడ్డి ఇపుడు ఇంత ఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయన్నారు. మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ కరుణాకర్‌రెడ్డి దొంగతనం గురించి చెబుతుంటే గురువింద గింజ సామెత గుర్తుకు వస్తుందన్నారు.

పంట కషాయాల తయారీ కేంద్రాల ఏర్పాటు


ప్రకృతి సాగు విధానాన్ని వివరిస్తున్న అయ్యప్పనాయుడు

తిరుపతిరూరల్, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ప్రకృతి సాగులో భాగంగా ప్రతిపంచాయతీలో పంట కషాయాల తయారీ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి పేర్కొన్నారు. వేమూరులోని అయప్పనాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని రాయలసీమజిల్లాల బయో ఇన్పుట్స్ రీసోర్స్ సెంటర్ (బీఆర్సీ)యజమానులు సందర్శించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సాధికారసంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో బీఆర్సీ ప్రతినిధులకు నిర్వహిస్తున్న నాలుగురోజుల శిక్షణలో భాగంగా గురువారం దీన్ని సందర్శించారు. ఏటీఎం మోడల్‌లో విత్తనాలు వెదజల్లడం, పలురకాల నారులను నాటడం వంటివి చేశారు. సహజసాగులో పట్టుపురుగు పెంపకాన్ని వివరించారు. ఈసందర్భంగా పట్టాభిరెడ్డి మాట్లాడుతూ.. ఆరు బీఆర్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్ మనోజ్‌కుమార్, సత్యనారాయణ, సుధాకర్ నాయుడు, రామకృష్ణారెడ్డి, కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నవ భారత నిర్మాణంలో ఎన్ఈపీ కీలక భూమిక


సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) నవ భారత నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎన్ఈపీ-2020 ఐదేళ్లలో సాధించిన ఫలితాలపై జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అఖిల భారత శిక్షక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) గురువారం సదస్సు నిర్వహించింది. ఏబీఆర్ఎస్ఎం జాతీయ అధ్యక్షుడు గుంతా లక్ష్మణ్ మాట్లాడుతూ వికసిత్ భారత్ నిర్మాణంలో ఎన్ఈపీ-2020 ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు. దేశాభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సంస్కృత వర్సిటీ వీసీ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్యాల పెంపు ఎన్ఈపీ లక్ష్యమన్నారు. సంస్కృత యూనివర్సిటీ ఈ కృషిలో ముందు వరుసలో నిలిచిందన్నారు. ఏబీఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రామిరెడ్డి, పలువురు విద్యావేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదుగురు లైన్‌మెన్ల సస్పెన్షన్

చిత్తూరు రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): డ్యూటీ టైంలో పర్మిషన్ తీసుకోకుండా కలెక్టరేట్‌కు వెళ్లిన ఐదుగురు లైన్‌మెన్లను సస్పెండ్ చేస్తూ విద్యుత్ శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.జేఎల్ఎం సంఘ నాయకులైన సంతపేట సెక్షన్‌లో పనిచేసే దొరబాబు, కొంగారెడ్డిపల్లెలో పనిచేస్తున్న రామకృష్ణ , మిట్టూరులో పనిచేస్తున్న మల్లికార్జున్, పూతలపట్టు సెక్షన్‌కు చెందిన ప్రేమ్‌కుమార్, యశ్వంత్ కలిసి గత సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌కు వెళ్లారు. ప్రమోషన్లు పొందడానికి అవసరమైన కోర్సులు చేసేందుకు రాత్రి కళాశాలకు వెళ్తామని కలెక్టరును కోరారు.అక్కడే ఉన్న జేసీ విద్యాధరి గతంలోనే ఈ సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.అత్యవసర సేవల్లో పనిచేస్తున్న వారికి అలా దీర్ఘకాలిక అనుమతి ఇవ్వడం కుదరదని, కావాలంటే సెలవు పెట్టి శిక్షణ తీసుకోవచ్చని తెలియజేసినట్లు చెప్పడంతో కలెక్టర్ సీరియస్ అయ్యారు.ఇదివరకే చర్చించిన విషయాన్ని తిరిగి కొత్తగా తనకు తెలపడం ఏమిటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్‌ని పిలిచి డ్యూటీ టైంలో వచ్చిన జేఎల్ఎంలు అనుమతి తీసుకున్నారా అని అడగ్గా లేదని ఆయన చెప్పడంతో వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో వారిని గురువారం సస్పెండ్ చేస్తూ ఎస్ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు సాంఘిక సంక్షేమశాఖ ప్రాంతీయ సదస్సు

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు రాయలసీమ జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల ప్రాంతీయ సదస్సు నిర్వహించనున్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి హాజరుకానున్నారు. సాయంత్రం 3గంటలకు బైరాగిపట్టెడలో జగజీవన్‌రామ్ భవన్‌లో నర్సింగ్ షెడ్యూల్ కులాల విద్యార్థినులకు జర్మనీ భాషపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించనున్నారు.

గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువైన మేథో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అభిషేకం తర్వాత విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

ఆర్థిక భద్రతకు పెట్టుబడులు కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శుభం బన్సల్

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత ఆర్థిక భద్రతకు పెట్టుబడులు కీలకమని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం సెబీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెట్టుబడులు చాలా ముఖ్యమని, ఇవి వ్యక్తిగత ఆర్థిక భద్రతకే గాక రిటైర్‌మెంట్ తర్వాత జీవనానికి ఎంతో అవసరమన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికీ తోడ్పాటు అందిస్తాయన్నారు. సెబీ జీఎం శ్రీకాంత్ మాట్లాడుతూ బంగారంలో పెట్టుబడులు పెట్టాలనుకునేవారు భౌతికంగా కొనడం కాకుండా ఈటీఎఫ్, సెవేరియన్ బాండ్ల రూపంలో పెడితే అప్రిసేషన్, డిప్రిసేషన్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు, ట్యాక్స్ రిలేటెడ్ విషయాలు, పొదుపు పేరుతో మోసం చేసే పథకాలపై ఎన్ఎస్‌డీఎల్ చీఫ్ రెగ్యులేటరీ అధికారి ఎస్.జ్ఞానాని, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, వెంకట్ అవగాహన కల్పించారు.




బొమ్మలకు పెయింటింగ్




సాగర్‌ను తెలుగుగంగ నీటితో నింపుతున్న దృశ్యం - పిచ్చిమొక్కలను తొలగించడంతో శుభ్రంగా కనిపిస్తున్న సాగర్

వినాయక సాగర్ ముస్తాబు

తిరుపతి(జీవకోన), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి పండుగలో భాగంగా ఈ నెల 31న నిమజ్జనానికి వినాయకసాగర్ ముస్తాబవుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాగర్‌లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో తెలుగుగంగ నీటితో గుంతను నింపుతున్నారు. బొమ్మలకు పెయింటింగ్ చేస్తున్నారు. పిచ్చిమొక్కలు తొలగించి, సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కమిషనర్ మౌర్య ఆదేశాల మేరకు డీఈ రమణ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రమణ, రూప్‌చంద్ర ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తిరుపతి టౌన్ డివిజన్ పరిధిలోని బాలాజీ కాలనీ సెక్షన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ డివిజన్ ఈఈ వి.చంద్రశేఖరరావు గురువారం తెలిపారు. బాలాజీ కాలనీ, హమీద్ నగర్, కుమ్మరతోపు, పోలీస్ వసతి గృహాలు, శాలివాహననగర్, ప్రకాశం రోడ్డు సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.






గోదాదేవి మార్గంలో చిరిగిపోయిన ట్రీగార్డు - మొక్కతో పాటు పడిపోయిన ట్రీగార్డు - ఎండిపోతున్న మొక్క - మొక్కల మొదట్లో నిల్వ ఉన్న వర్షపు నీరు

ఆర్భాటంగా నాటారు... సంరక్షణ మరిచారు

మాస్టర్ ప్లాన్ రోడ్ల పక్కన మొక్కలను పర్యవేక్షించే వారేరి?

తిరుపతి అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నగరంలోని మాస్టర్ ప్లాన్ రోడ్ల పక్కన నాటిన మొక్కల సంరక్షణను గాలికి వదిలేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న మాస్టర్‌ప్లాన్ రోడ్లకు ఇరువైపులా వేల సంఖ్యలో మొక్కలు నాటారు. అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు ఆర్భాటం చేస్తూ ట్రీగార్డ్స్ కూడా ఏర్పాటు చేయించారు. ఆ తర్వాత వాటి సంరక్షణ బాధ్యతను గాలికొదిలేశారు. పర్యవేక్షణ లోపంతో ట్రీగార్డ్స్ మాయమైపోయాయి. కొన్ని మొక్కలు అనతికాలంలోనే ఎండిపోయాయి. కొన్ని చిగురించినా సంరక్షణ కరువైంది. గుంతల నిండా కలుపు, పిచ్చిమొక్కలు, పచ్చిక ఏపుగా పెరుగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల నిండా నీరు నిల్వ ఉంటోంది. దీంతో వేర్లు కుళ్లిపోయి మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. సంబంధిత విభాగం అధికారులు స్పందించి సంరక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మొక్క చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం సాయంత్రం తన నివాసం వద్ద లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 17వ డివిజన్ పరిధిలోని దాసరిమఠానికి చెందిన ఎస్.బాబురావుకు రూ.1,32,570, 38వ డివిజన్ పరిధిలోని సింగాలగుంటకు చెందిన చైతన్యసాయికి రూ.78,659 అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నగరాధ్యక్షుడు రాజారెడ్డి, బుజ్జిబాబు, చందు, రాజేష్ ఆచారి, సుధాకర్ పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



దివ్య

తిరుపతి అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఎంబీయూ నర్సింగ్ కాలేజీలో అధ్యాపకురాలిగా పని చేస్తున్న నగరానికి చెందిన దొండపాటి దివ్యకు డాక్టరేట్ లభించింది. మధ్యప్రదేశ్ ఇండోర్‌లోని మాల్వాంచల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్‌బైడ్ పర్యవేక్షణలో మానవుల జీవనశైలి మానసిక ప్రామాణికలు అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు




ఆలయం వద్ద నాగచైతన్య దంపతులు - త్రివిక్రమ్ శ్రీనివాస్

తిరుచానూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారిని పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో గురువారం దర్శించుకున్నారు. ఇందులో సినీ హీరో నాగచైతన్య, శోభిత దంపతులు ఉన్నారు. వారితో ఫొటో దిగేందుకు భక్తులు పోటీపడ్డారు. అలాగే సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.

చవితి సంబరాన్ని సక్సెస్ చేద్దాం..!

నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి - అధికారులతో కమిషనర్ సమీక్ష

తిరుపతి, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి) : వినాయకచవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, వినాయకసాగర్‌లో నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో ఆమె సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి అన్ని అనుమతులు పొందేందుకు సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశామని, తద్వారా త్వరగా అనుమతులు పొందవచ్చని అన్నారు. ఇక విగ్రహాలు వినాయక సాగర్‌కు వెళ్లే మార్గాల రూట్‌మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా సాగర్‌లో ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ విజయకుమార్, ఏఎస్పీ మనోహర ఆచారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడు, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఈఈ రవీంద్ర, డీసీపీ ఖాన్, డీఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, ఊకా విజయకుమార్, గుండాల గోపి పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ మౌర్య

రూ.2 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు



స్మగ్లర్ల అరెస్టు చూపుతున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు

మంగళం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్టు రేంజ్‌లో టాస్క్‌ఫోర్సు పోలీసులు కూంబింగ్ నిర్వహించి రూ.2 కోట్ల విలువైన 26 ఎర్రచందనం దుంగలు, ఒక మోటరు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. కడప సబ్ కంట్రోల్ ఆర్ఎస్ఐ నరేష్ బృందం ప్రకాశం జిల్లా గిద్దలూరు ఫారెస్టు రేంజ్‌లోని బెస్తవారిపేట అటవీ పరిధిలో బుధవారం రాత్రి కూంబింగ్ చేపట్టారు. గుంతపల్లి బీటు పరిధికి చేరుకోగా కొంతమంది గుమికూడి కనిపించారు. వారిని సమీపించడంతో పారిపోవడానికి ప్రయత్నించారు. వెంబడించి ముగ్గురిని పట్టుకోగలిగారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడే కల్వర్టు కింద దాచిన 26 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు ప్రకాశం జిల్లా వాసులుగా గుర్తించారు. దుంగలు, మోటరు సైకిల్ సహా వారిని తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యంరాజు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కనిపించని ఆలయ ప్రాశస్త్య సూచిక బోర్డు



సూచిక బోర్డులకు అడ్డుగా పెట్టిన జనరేటర్

తిరుపతి (కల్చరల్), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరస్వామి ఆలయంలో ప్రాశస్త్యం తెలియజేస్తూ ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనిపించడం లేదు. ఆలయ ప్రవేశ ద్వార మండపం వద్ద విజిలెన్స్, సెక్యూరిటీ గది అనుకునే ఆలయ ప్రాశస్త్యం తెలియజేస్తూ తెలుగు, ఇంగ్లిషులో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా ఆలయ చరిత్రను తెలుకునేవారు. అయితే కొన్ని రోజుల ముందు ఈ బోర్డుకు అడ్డంగా జనరేటర్‌ను పెట్టేశారు. దీనికితోడు ద్విచక్ర వాహనాలను కూడా ఇక్కడే పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా సూచిక బోర్డులో పొందుపరచిన ఆలయ చరిత్రకు సంబంధించిన వివరాలు కొంతభాగం మాత్రమే కనిపిస్తోంది. మిగిలిన వివరాలు కనిపించకపోవడం పట్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నేడు ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూలో శుక్రవారం ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం నిర్వహించనున్నారు. యూనివర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఉదయం 10 గంటలకు శ్రీనివాస ఆడిటోరియంలో జానపద కళా ప్రదర్శన ప్రారంభం కానుంది. జానపద నృత్యం, జానపద గేయాలు, ఇతర జానపద కళా రూపాలను ప్రదర్శించనున్నారు. అనంతరం నిర్వహించే సభలో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ చెంగ్రాయుడు పాల్గొంటారు. జానపద కళాకారులను సత్కరిస్తారు. ఈ మేరకు వర్సిటీ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ మురళీధర్, కల్చరల్ అఫైర్స్ కో-ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్ చౌదరి తెలిపారు.

భరద్వాజ్‌కు సన్మానం



భరద్వాజ్‌ను సన్మానిస్తున్న శిష్యబృందం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి) : తిరుపతికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు వీఎస్.భరద్వాజ్‌కు పాండిచ్చేరిలోని వీఎస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ బహూకరించింది. ఈ సందర్భంగా శిష్యబృందం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథరెడ్డి, బత్తిరెడ్డి, కన్నెప్పగారి కేశవులు, చంద్రబాబు నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపాలాచారి, వెంకటాద్రి, రామలింగేశ్వరకుమార్, ప్రదీప్, సంతోష్, ఏసు, యువరాజు, మధుసూదన్‌రాజు, యశోద, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ శ్రీలత

తిరుపతి (నేరవిభాగం), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని మహిళా డీఎస్పీ శ్రీలత కోరారు. స్థానిక పేరూరులోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ యుక్త వయస్సులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి పెద్దలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గిరిజ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంపై ఉన్న శ్రద్ధ శెట్టిపల్లె భూములపై చూపండి

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు21 (ఆంధ్రజ్యోతి): గుంటూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించే అంశంపై పెట్టే శ్రద్ధ శెట్టిపల్లె పేదల భూములపై ఎందుకు చూపడం లేదని సీపీఎం నేత కందారపు మురళి గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గుంటూరులో పార్టీ కార్యాలయం కోసం మున్సిపల్ స్థలాన్ని 99 సంవత్సరాలకు అద్దె ప్రాతిపదికన కేటాయించేలా గురువారం రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపిందని, అలాగే శెట్టిపల్లె భూ సమస్యను పరిష్కరించి ఉంటే ఇక్కడి పేదలు హర్షించి ఉండేవారని పేర్కొన్నారు. గురువారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో శెట్టిపల్లె సమస్యపై చర్చించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వ హామీ మేరకు శెట్టిపల్లె భూముల్లో పేదలకు రెండు సెంట్లు చొప్పున కేటాయించాలని కోరారు.

ఆకట్టుకున్న గాత్ర కచేరి



శ్రీనివాసరావు గాత్రకచ్చేరి

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : రామచంద్ర పుష్కరిణిలోని కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం జరిగిన గాత్ర కచేరి ఆకట్టుకుంది. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీవీఎస్ఎస్ శ్రీనివాసరావు పలు భక్తిగీతాలను అలపించారు. వయోలిన్‌తో చంద్రప్రసాద్, మృదంగంతో వి.సుబ్రమణ్యం సహకరించారు. కళాక్షేత్రం ప్రోగ్రాం అసిస్టెంట్ జె.పద్మ పర్యవేక్షించారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



తిరుపతి(జీవకోన), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి పండుగను పురస్కరించుకుని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశిం, ఊకా విజయకుమార్, చినబాబు, గుండాల గోపినాథ్, ఎస్వీఎం వెంకటేష్, కరాటే శ్రీనివాస్, తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, చెంగారెడ్డి, మధుబాబు, చెన్నం నవీన్ పాల్గొన్నారు.

మలేషియాలో వినాయక చవితి సంబరాలకు ఆహ్వానం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మలేషియాలో నిర్వహించే వినాయక చవితి సంబరాలకు తిరుపతికి చెందిన వే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్యకు ఆహ్వానం అందింది. మలేషియా తెలుగు సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచీ 24 మంది పాల్గొంటున్నారు. మలేషియా తెలుగు సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శి అప్పలనాయుడు నుంచీ ఆహ్వానం అందడంతో అంకయ్య మలేషియాకు పయనమయ్యారు.

వెటరన్ జర్నలిస్టుల ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా జనార్దన్

తిరుపతి, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి):వెటరన్ (సీనియర్) జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడిగా తిరుపతికి చెందిన డాక్టర్ టి.జనార్దన్ ఎంపికయ్యారు. తిరువనంతపురం వేదికగా జరిగిన మహాసభల్లో గురువారం తొలిసారిగా జాతీయ కమిటీ ఎంపికైంది. తిరుపతి నుంచి జనార్దన్ తోపాటు మరో సీనియర్ జర్నలిస్టు నరేంద్ర జాతీయ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పింఛన్ పథకం ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఒకే విధానంలో అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి పైగా సామాజిక పింఛన్లు అందజేస్తున్న సీఎం చంద్రబాబు 500 మంది లోపు ఉన్న సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల పరిశీలన

తిరుపతి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి) : నగరపాలక సంస్థ పరిధిలోని గోదాదేవి మార్గంలో భూమి కోల్పోయిన వారి స్థలాలను గురువారం సాయంత్రం కమిషనర్ మౌర్య పరిశీలించారు. టీడీఆర్ బాండ్ల మంజూరు కోసం వచ్చిన దరఖాస్తులను బుధవారం ఆన్‌లైన్లో పరిశీలించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ రాధారెడ్డి, డీసీపీ ఖాన్ తదితరులు ఉన్నారు.


త్రివిక్రమ్


తార


సౌమ్య రెడ్డి


గ్రీష్మ, ప్రతిభా భారతి

తిరుమలలో సినీ నటుల సందడి

తిరుమల శ్రీవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సినీనటులు అక్కినేని నాగచైతన్య, శోభిత దూళిపాళ్ల దంపతులు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, కన్నడ నటి తార, సౌమ్యరెడ్డి బ్రేక్ సమయంలో దర్శనం చేసుకున్నారు. ఇంకా మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నృత్య కళాకారిణి ఆనంద శంకర్ జయంతి స్వామి దర్శనం చేసుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

గదిలో మర్చిపోయిన బంగారు బ్రాస్‌లెట్

భద్రంగా అప్పగించిన అటెండర్

తిరుమల, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చి గదిలో మర్చిపోయిన బంగారు బ్రాస్‌లెట్‌ను టీటీడీ సిబ్బంది తిరిగి భక్తుడికి అందజేశారు. ప్రకాశం జిల్లాకు చెందిన కల్లూరి వెంకట సుబ్బారావు అనే భక్తుడు కృష్ణసదన్‌లో గదని ఖాళీ చేసే హడావుడిలో పర్సు రూ.1.10 లక్షల విలువైన బ్రాస్‌లెట్, చేతి గడియారం మర్చిపోయి వెళ్లిపోయారు. అక్కడ అటెండర్‌గా పనిచేస్తున్న మహీధర్‌రెడ్డి గుర్తించి సూపరిటెండెంట్ విజయకుమార్‌కు అందజేశారు. అనంతరం భక్తుడికి వాటిని అప్పగించారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 5 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.4.45 కోట్లు


బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 75,688

తలనీలాలు సమర్పించినవారు: 29,099



బొమ్మల 'కొలువు'





వారి చేతిలో మట్టి వివిధ రూపాలను సంతరించుకుంటుంది. విగ్రహాలుగా ఆవిష్కృతమవుతుంది. దైవమే దిగివచ్చిన భావన కలగజేస్తుంది. తిరుపతిలో దశాబ్దాలుగా కొన్ని కుటుంబాలు కళను వారసత్వంగా కొనసాగిస్తూ విగ్రహాల తయారీలో విశిష్టతను చాటుకుంటున్నాయి.1960లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన షణ్ముగం.. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తిరుపతిలో స్థిరపడ్డారు. ప్రస్తుతం విగ్రహాల తయారీదారులకు ఆయనే ఆద్యుడు. రకరకాల బొమ్మల తయారీలో ఆయనది అందెవేసిన చేయి. ఆయన స్ఫూర్తితో తర్వాత పాతిక కుటుంబాలు వచ్చి అదేబాటను అనుసరించాయి. 1983లో హైదరాబాదులో వీరు తయారుచేసి ప్రదర్శించిన 'కాళంగికృష్ణుడు' మట్టి బొమ్మను చూసి నాటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ ముచ్చటపడ్డారు. నంది అవార్డును కూడా బహూకరించారు. 1984లో ఈ కుటుంబాలకు ప్రభుత్వం మంగళం ప్రాంతంలోని చటర్జీనగర్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించింది. కాలక్రమేణా ఇదే బొమ్మ లక్వార్టర్స్‌గా ముద్రపడింది. ఏడాదిపొడవునా విగ్రహాలు తయారుచేయడమే ఇక్కడి వారి జీవనాధారమైంది. పండగలొస్తే చేతినిండా పనే. ప్రస్తుతం వినాయక చవితి సమీపిస్తున్న క్రమంలో వందలకొలదీ విగ్రహాల తయారీలో వీరంతా తలమునకలయ్యారు. మూడు అంగుళాల నుంచి 18అడుగుల ఎత్తు వరకు విగ్రహాలను తయారుచేస్తున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని నీటిలో కరిగిపోయే మెటీరియల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని షణ్ముగం మనవడు తిరుమలప్రసాద్‌బాబు చెప్పారు. ఆర్డర్ల మేరకు ట్రెండుకు అనుగుణంగా వివిధ ఆకృతుల్లో విగ్రహాలు రూపుదిద్దుకుని ఆకట్టుకుంటున్నాయి. రూ.5వేల నుంచి రూ.70వేల వరకు వీటి ధర ఉంటుందని చెబుతున్నారు. ఇక్కడ తయారుచేసే బొమ్మల్లో ఎక్కువశాతం తమిళనాడు, కేరళ, కర్ణాటక నుంచి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. నెలరోజుల ముందునుంచే విగ్రహాల తరలింపు మొదలవుతుంది.

- తిరుపతి అర్బన్, ఆంధ్రజ్యోతి















30, 31 తేదీల్లో తిరుమల నంబి మహోత్సవాలు

తిరుమల, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1,052వ అవతార మహోత్సవాన్ని ఈనెల 30, 31వ తేదీల్లో నిర్వహించనున్నారు. తిరుమల దక్షిణ మాడవీధులోని తిరుమలనంబి ఆలయంలో 16 మంది ప్రముఖ పండితులు తిరుమలనంబి జీవిత చరిత్రపై ఉపన్యసించనున్నారు. శ్రీవారి భక్తాగ్రేసరులలో ఒకరైన తిరుమలనంబి భగవద్రామానుజుల వారికి మేనమామ, గురుతుల్యులు.

ఆ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలపండి

● సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే భానుప్రకాష్ వినతి


సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే భానుప్రకాష్

పుత్తూరు అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నగరి నియోజకవర్గంలోని నగరి, విజయపురం, నిండ్ర మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రిని ఆయన కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయడంపై నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చంద్రబాబుకు వివరించారు. కోసలనగరం పారిశ్రామిక కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకుని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విన్నవించారు. గాలేరు-నగరి ప్రాజెక్టుకు సంబంధించి పుత్తూరులో ఉన్న వేణుగోపాల సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు సంబంధించిన వినతులు అందజేశారు. స్పందించిన సీఎం నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు.

ప్రసన్నుడి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

వడమాలపేట,ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వడమాలపేట మండలం అప్పలాయగుంటలోని ప్రసన్న వేంకటేశ్వర స్వామిని గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రధాన అర్చకుడు సూర్యకుమారాచార్యులు అభయ హస్తదీశుడి ఆలయ చరిత్రను జస్టిస్ సంజయ్ కరోల్‌కు వివరించారు. ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారి వేణుగోపాల్ దర్శన ఏర్పాట్లు చేశారు.



తొలగించిన పింఛన్లు పునరుద్ధరించండి

● కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల ఆందోళన ● కలెక్టర్ హామీతో విరమణ



తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలంటూ గురువారం కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. తప్పిదాలకు తావిచ్చేలా సదరం సర్టిఫికెట్లను రద్దుచేసిన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శాస్త్రీయంగా రీవెరిఫికేషన్ చేయకనే జిల్లాలో 20వేలమంది పింఛన్లు తొలగించడం దుర్మార్గమన్నారు. వందశాతం వికలత్వం ఉన్నా పింఛను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. కలెక్టర్ వచ్చి తమ సమస్యను పరిష్కరించేంత వరకు కదిలే ప్రసక్తే లేదంటూ కలెక్టరేట్ రెండు ప్రధాన ద్వారాలను దిగ్బంధించారు. రోడ్డుపై పడుకుని ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్‌లోకి ఎవరినీ వెళ్లనీయలేదు. చివరకు డీఆర్వో నరసింహులు వద్దకు వచ్చి నచ్చచెప్పినా ససేమిరా అన్నారు. దాదాపు మూడు గంటల పాటు కలెక్టరేట్‌ను దిగ్బంధం చేసి చేసి దివ్యాంగులు ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు పెద్దసంఖ్యలో చేరుకుని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. వైసీపీ నేత భూమన అభినయ్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తదితరులు వారికి సంఘీభావం ప్రకటించారు. చివరకు వాకాడు పర్యటనలో ఉన్న కలెక్టర్ వెంకటేశ్వర్‌తో డీఆర్వో నరసింహులు ఆందోళనకారులతో ఫోన్‌లో మాట్లాడించగా, ఆయన హామీతో నిరసన విరమించారు. కాగా, ఎక్కువసేపు ఎండలో ఉండటంతో జేఏసీ నాయకురాలు సుమతి స్పృహ తప్పి పడిపోవడంతో పోలీసులు ఆస్పత్రిని తరలించారు. ఈ నిరసనలో దివ్యాంగుల జేఏసీ నేతలు మురళీగౌడ్, మురళి, రామచంద్ర, గోవర్ధన్, చిట్టెమ్మ, చెంచులక్ష్మి, కాంచన, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల అంతర్ జిల్లా బదిలీలకు

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(విద్య), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అంతర్ జిల్లా బదిలీలకు దరఖాస్తులు అందించాలని డీఈవో కేవీఎన్ కుమార్ కోరారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు, వారి సంబంధిత మేనేజ్‌మెంట్లకు స్పౌస్, పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. బదిలీలు ఆశిస్తున్న వారు ఈనెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 21 నుంచి 24వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో లీప్ యాప్ ద్వారా దరఖాస్తు సమర్పించి, ఆ ప్రింటవుట్‌ను సంబంధిత ఎంఈవోలకు సమర్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తులను ఎంఈవోలు 25వ తేదీలోపు పరిశీలించి తదుపరి జాబితాను పరిశీలనార్థం డీఈవోకు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వాటిని 26వ తేదీలోపు డీఈవో పరిశీలించి 27వ తేదీన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు సమర్పించనున్నారని పేర్కొన్నారు. బదిలీల ప్రతిపాదనలను రాష్ట్రస్థాయిలో పరిశీలించి 30వ తేదీన ఫైనల్ జాబితాను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు వెల్లడించారు.

తిరుపతి ప్రాంతీయ విజిలెన్సు ఎస్పీకి ఐపీఎస్ హోదా

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తిరుపతి ప్రాంతీయ విజిలెన్సు ఎస్పీ కరీముల్లా షరీఫ్‌కు ఐపీఎస్ హోదా నిర్ధారిస్తూ ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాన్ క్యాడర్ ఎస్పీలుగా పనిచేస్తున్న 14 మందికి ఐపీఎస్ హోదా కల్పించిన విషయం విదితమే. ఈ గెజిట్‌ను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నోటిఫికేషన్ జారీ చేయడంతో గురువారం నుంచి కరీముల్లా షరీఫ్ ఐపీఎస్ హోదా లభించింది. ఐపీఎస్ హోదాలో త్వరలో ఆయన్ను ఎస్పీగా ఏదో ఒక జిల్లాకు నియమించనున్నారు.

దార్శనికతకు దర్పణం మాలతీ చందూర్ సాహిత్యం

● ధర్మనిధి సదస్సులో వక్తలు


కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ వాణి, ప్రొఫెసర్ మధుజ్యోతి, మునిసురేష్‌పిళ్ళై తదితరులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మాలతీ చందూర్ తన సాహిత్యం ద్వారా మహిళలను తీవ్రంగా ప్రభావితం చేశారని పలువురు పేర్కొన్నారు. తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీ తెలుగు విభాగంలో మాలతీ చందూర్ ధర్మనిధి సదస్సును గురువారం నిర్వహించారు. వర్సిటీ సోషియల్ సైన్స్ హ్యూమనిటీస్, మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ వాణి మాట్లాడుతూ.. మాలతీచందూర్ రచనలు తన అవగాహనను విస్తృత పరిచాయన్నారు. రచయిత మునిసురేష్‌పిళ్ళై మాట్లాడుతూ.. మాలతీచందూర్ రచనల్లో దార్శనికత ప్రత్యేక లక్షణంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ద్రవిడ వర్సిటీకి చెందిన డాక్టర్ జి. శైలమ్మ మాట్లాడుతూ.. ఆంగ్ల సాహిత్య ప్రక్రియల్లోనూ మానవ సంబంధాల్లోని సున్నిత అంశాలను ఆమె రచనల్లోకి ప్రవేశ పెట్టారన్నారు. ఆంగ్ల ప్రొఫెసర్ తుమ్మపూడి భారతి మాట్లాడుతూ.. కళ ఆనందంతో పాటు జీవిత ఉన్నతికి తోడ్పడాలనే లక్ష్యం మాలతీ చందూర్ సాహిత్య విమర్శలో కనిపిస్తుందన్నారు. సభాధ్యక్షత వహించిన తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ.. మాలతీచందూర్ మహిళల జీవితంలోని ఆటుపోట్లను అద్భుతంగా చిత్రించారన్నారు. పద్మావతి వర్సిటీ తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ డి. యువశ్రీ, సదస్సు సంచాలకులు డాక్టర్ వై. సుభాషిణిలు మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు పుస్తక బహుమతులను అందజేశారు. సాహిత్యవేత్తలు నెమిలేటి కిట్టన్న, ఆర్సీ కృష్ణస్వామిరాజు, డాక్టర్ డి.నల్లన్న, పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధుల కోసం తవ్వకాలు

● ఏడుగురి అరెస్ట్, ఎక్స్‌కవేటర్ సీజ్


నిందితులను, ఎక్స్‌కవేటర్‌ను చూపుతున్న పోలీసులు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నిధుల కోసం పొలంలో ఎక్స్‌కవేటర్‌తో తవ్వకాలు జరిపిన కేసులో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు పోలీసుస్టేషన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆలత్తూరు గ్రామానికి చెందిన ఉమాశ్వర రెడ్డి తన బావమరిది ధనంజయరెడ్డికి చెందిన 30 ఎకరాలలో నీలగిరి చెట్లు పెంపకం చేపట్టి ఉన్నారు. ఈ పొలంలో పురాతన తులసికోట ఉంది. ఆ తులసికోట కింద నిధులు ఉన్నాయనే అనుమానంతో ఈ నెల 18న పొలంలో రాత్రి పూట కొందరు తవ్వకాలు జరిపారు. తోటకు కాపలా ఉన్న వ్యక్తి గుర్తించి ఉమాశ్వరరెడ్డికి విషయం తెలియజేయడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు రెడ్డిగుంటబాడవ గ్రామానికి చెందిన ఎ.గురవయ్య, టీ.గురవయ్య, ఓజిలి మండలం హరివరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్, అనిల్, హరీష్, అశోక్, శేఖర్‌లను అరెస్టు చేశారు. కేసు నమోదు చేశారు.

స్విమ్స్ మెడికల్ షాపునకు మూడు టెండర్లు

తిరుపతి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న శ్రీపద్మావతి ఆస్పత్రి ఎదుటగల మెడికల్ షాపుకు ఆహ్వానించిన ఈ- టెండర్లను గురువారం టీటీడీ రెవెన్యూ అధికారులు టెక్నికల్ బిడ్‌ను తెరిచారు. మూడు దరఖాస్తులు వచ్చినట్టు గుర్తించారు. టెండరు నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు ఉన్నాయా? లేదా? అని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. జీఎస్టీ, బ్యాంక్ టర్నోవర్ వంటివాటిని పరిశీలించి టీటీడీ నిర్దేశించిన రూ.15లక్షల కన్నా ఎక్కువ అద్దెను ముగ్గురిలో ఎవరు కోట్ చేసుంటారో వారిని ఎంపికచేయనున్నట్టు టీటీడీ రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

పకడ్బందీగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

తిరుపతి(కలెక్టరేట్), ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను పగడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ నుంచి ఆయన జూమ్ ద్వారా అధికారులతో సమావేశమయ్యారు. ఆదివారం నుంచి 26వ తేదీ వరకు తిరుపతిలో 10 క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 24న తారకరామా స్టేడియంలో ప్రారంభోత్సవం ఉంటుందని, వివిధ జోన్ల నుంచి క్రీడాకారులతోపాటు సుమారు 1,700మంది వస్తున్నారని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. క్రీడాకారులకు రవాణా, భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ శుభం బన్సల్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య, డీఆర్వో నరసింహులు, చిత్తూరు, తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ అధికారులు బాలాజీ, శశిధర్, డీటీసీ మురళీమోహన్, డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్, డీఈవో కుమార్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి పంబలేరు వంతెన

● ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్



పంబలేరు వంతెన వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అసంపూర్తిగా నిలిచివున్న పంబలేరు వంతెనను త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక పంబలేరు బ్రిడ్జిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతంలో నెల్లూరు వైపు వెళ్లే మార్గంలో పంబలేరువాగుపై గత టీడీపీ హయాంలో వంతెన నిర్మాణం కోసం రూ.18 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ వంతెనను ఐదేళ్లపాటు నిర్మించి అప్రోచ్‌రోడ్లు ఏర్పాటుచేయకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. అప్రోచ్‌రోడ్ల ఏర్పాటుకు అధికారులతో చర్చించి రూ.9 కోట్ల నిధులు అవసరమవుతాయని ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు తెలిపారు. గూడూరు పర్యటనకు వచ్చిన సమయంలో ఆర్‌అండ్‌బీశాఖ మంత్రి జనార్ధన్‌రెడ్డితో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించి నివేదిక అందజేశామన్నారు. త్వరలో నిధులు విడుదల చేయించి వంతెన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈప్రాంతంలోనే తాత్కాలిక రోడ్డును మరమ్మతులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఆరికట్ల మస్తాన్‌నాయుడు, అబ్దుల్‌రహీం, ఇశ్రాయిల్‌కుమార్, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నాయుడుపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీల మానవహారం

నాయుడుపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని అంగన్‌వాడీ సంఘ అధ్యక్షులు పుష్ప, కార్యదర్శి శ్యామలమ్మలు అన్నారు. నాయుడుపేటలో గురువారం అంబేడ్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీలు తమ న్యాయపరమైన కోర్కెల సాధనకోసం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు సరైన భవనాలు లేక ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పిల్లలతోపాటు అవస్థలు పడుతున్నారని చెప్పారు. మినీ అంగన్‌వాడీలందరినీ మెయిన్ వర్కర్‌గా తీసుకొని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే నిరసనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి శివకవి ముకుంద, అంగన్‌వాడీ వర్కర్ల సంఘ నాయకులు కళావతి, మునిరత్నమ్మ, జానకి, సంధ్య, విజయమ్మ, స్వర్ణలత, మేరీ ప్రమీల, పెంచలమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.21 వేల వేతనం, గ్రాట్యుటీ, గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ఇచ్చిన జీవోను అమలు చేయడంతో పాటు 5జీ నెట్‌వర్క్ ఫోన్లను కార్యకర్తలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మిప్రసన్న, స్వర్ణ, కృష్ణవేణి, కళ్యాణి, ధనలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దక్కిలి: ప్రభుత్వం వెంటనే తమ జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకు అందచేశారు.



కోట తహసీల్దారు కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు

కోట: పనికి తగ్గట్టుగా వేతనాలు పెంచాలని, నిర్లక్ష్యం చేస్తే అందోళనలు ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు హెచ్చరించారు. కోట తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆందోళన, నిరసన కార్యక్రమాలు తెలిపారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దారు మల్లికార్జునరావుకు అందజేశారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి: కలెక్టర్



సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఎక్స్‌రే విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

వాకాడు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఆరోగ్యకేంద్రానికి చికిత్స కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని డాక్టర్ జెమ్స్‌కు కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. మండలంలోని స్వర్ణముఖి బ్యారేజీ, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీన, ఇరిగేషన్ ఎస్‌ఈ రాధాకృష్ణ, ఈఈ బాబులతో కలసి కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఎక్స్‌రే విభాగాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఫార్మసీ గదిలోని మందులను పరిశీలించారు. అనంతరం పలువురు తమ సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. కోడివాక గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సుబ్బారావు, తమ పాఠశాలను 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముట్టెంబాక పాఠశాలలో కలపడంతో 22 మంది విద్యార్థులు డ్రాఫ్ అవుట్‌గా ఉన్నారని తెలిపారు. కొండాపురంలో రొయ్యలకాలువ వద్ద రూ.50 లక్షలతో నిర్మించిన ఫ్లడ్‌బ్యాంక్‌ను కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించడంతో దెబ్బతిందని కొండాపల్లి గ్రామానికి చెందిన మన్నెపల్లి వేణునాయుడు ఫిర్యాదు చేశారు. 10 రోజుల్లో సమస్యలకు పరిష్కారం చూపుతామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు.

గంగ కాలువ భూముల పరిశీలన

చిట్టమూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు మండలం కోగిలిలో తెలుగు గంగ కాలువ కోసం కేటాయించిన భూములను కలెక్టర్ వెంకటేశ్వర్ గురువారం పరిశీలించారు. కోగిలి చెరువుకు తెలుగు గంగ కాలువ నీటిని తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్న గంగ కాలువ కోసం కేటాయించిన భూముల్లో 400 మీటర్ల మేర రైతులు భూములు ఇచ్చేందుకు అభ్యంతరాలు చెబుతుండగా, ఆ భూములను రికార్డులతో పరిశీలించారు. రైతులను ఒప్పించేలా చూడాలని కోరారు. అంతకు మునుపు ఆయన చిట్టమూరు తహసీల్దారు కార్యాలయాన్ని పరిశీలించారు. ఆయన వెంట గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, చిట్టమూరు తహసీల్దారు కాయల సతీష్‌కుమార్, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, ఆర్ఐ సుధా తదితరులు ఉన్నారు.

మోటారు సైకిల్ చోరీ

నాయుడుపేట టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బ్రాహ్మణవీధిలో మోటారు సైకిల్ చోరీకి గురైనట్లు బాధితుడు ఎ.రాజశేఖర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన ఇంటి ముందు బుధవారం రాత్రి మోటారు సైకిల్‌ను పార్కుచేసి గురువారం ఉదయం లేచి చూసేసరికి అదృశ్యం కావడంతో పరిసర ప్రాంతాల్లో గాలించాడు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

మంత్రి లోకేష్‌ను కలిసిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్



మంత్రి లోకేష్‌కు నోట్‌పుస్తకాలను అందజేస్తున్న బొమ్మన శ్రీధర్

తడ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్ గురువారం ఉండవల్లి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తనను చైర్మన్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువగళం పాదయాత్ర సమయంలో మత్స్యకారులకు ఇచ్చిన హామీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ ఆరాతీశారు. అనంతరం నోట్‌పుస్తకాలు, పెన్నులను మంత్రికి అందజేశారు. మంత్రిని కలుసుకున్నవారిలో జయపాల్, ఏకాంబరం, నరసింహులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య



హరిప్రసాద్ (ఫైల్ ఫొటో)

చిల్లకూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుత్తావారిపాళెం సమీపంలోని చీకలతిప్ప ప్రాంతంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెంది వుండటాన్ని పోలీసులు గురువారం గుర్తించారు. పోలీసుల వివరాల మేరకు.... కోట ప్రాంతానికి చెందిన హరిప్రసాద్(41) వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రయినా ఇంటి రాకపోవడంతో కుటుంబసభ్యులు కోట, వాకాడు, చిల్లకూరు ప్రాంతాల్లో గాలించినా కనిపించకపోవడంతో చిల్లకూరు పోలీసులకు బుధవారం రాత్రి ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ నిర్వహించగా, చీకలతిప్ప ప్రాంతంలో హరిప్రసాద్ మృతదేహాన్ని గుర్తించారు. ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలను విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొన్న లారీ

● ఆరుగురికి స్వల్పగాయాలు



లారీ వెనుక వైపు ఢీకొన్న కారు

నాయుడుపేట టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట-అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... విజయవాడకు చెందిన కుటుంబరావు కుటుంబం చెన్నై నుంచి విజయవాడకు గురువారం బయలుదేరారు. మార్గమధ్యంలో అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారికి సమీపంలోకి రాగానే ముందువెళ్తున్న లారీ నెమ్మదిగా ఆగడంతో వెనుక వస్తున్న కారు ఢీకొంది. అదే సమయంలో కారును వెనుక వైపు నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కుటుంబరావుతోపాటు ఐదుగురికి స్వల్పగాయాలు అయ్యాయి. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి



పుస్తకావిష్కరణ చేస్తున్న బ్యాంక్ మేనేజర్లు

నాయుడుపేట టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపట్ల అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ రేఖ అన్నారు. నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవెనర్స్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక ప్రణాళికను రూపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండి, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ఏపీఎం ఉమాదేవి, ప్రగతి గ్రామీణబ్యాంక్ ఇన్‌చార్జి మేనేజర్ ఖాన్, పీడీ ఆంజనేయులు, మేనేజర్ అశోక్‌కుమార్, రిసోర్స్ పర్సన్ సతీష్, ట్రైనర్ విజయ్ పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలి

వెంకటగిరిటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఈ నెల 27వ తేదీన నిర్వహించే వినాయక చవితి సందర్భంగా ఉత్సవకమిటీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సీఐ ఏవీ రమణ అన్నారు. గురువారం స్థానిక పాలకేంద్రం, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో వినాయక విగ్రహాల తయారీదారుల వద్ద యువతతో మాట్లాడారు. విగ్రహాల ఏర్పాటుకు, ఊరేగింపు కోసం పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏడుకొండలు, ఏఎస్ఐ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

గూడూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా సస్పెండ్ చేసిన కండక్టర్ శ్రావణ్‌కుమార్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రావణ్‌కుమార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలన్నారు. డిపో మేనేజర్ మొండివైఖరిని మానుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. ప్రవీణ్, శ్రీనివాసులు, గౌస్, కమలాకర్, కరిముల్లా, వెంకటేశ్వర్లు, సందానీ, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చెంగాళమ్మ ఆలయంలో వరలక్ష్మీవ్రత పూజలు

సూళ్లూరుపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రత పూజలు జరుగుతాయని సహాయ కమిషన్ ప్రసన్నలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో ఉదయం 10 గంటల నుంచి ఈ పూజలు జరుగుతాయని, పాల్గొనే దంపతులు ముందుగానే విచ్చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలో రెండు లక్షల మందికి

ఉద్యోగావకాశాల కల్పనే లక్ష్యం

● కలెక్టర్ వెంకటేశ్వర్



నియామకపత్రాలను అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తదితరులు

గూడూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ ఐదేళ్లలో రెండు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యం పెట్టుకున్నామని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం స్థానిక డీఆర్‌డబ్ల్యు కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గతేడాదిలో జిల్లాలో జాబ్‌మేళాలు నిర్వహించి 16వేల మంది నిరుద్యోగ యువతకు పలు పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు వివరించారు. గూడూరు నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా 11వేల ఎకరాల్లో క్రిస్‌సిటీ పారిశ్రామికవాడను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే అక్కడ రూ.1500 కోట్లతో పలు అభివృద్ధిపనులు చేపడుతున్నామన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సమయాన్ని వృధా చేసుకోకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు ఉద్యోగాలపై ఆసక్తిని కనబరుస్తూ అభివృద్ధిని సాధించాలన్నారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చెప్పిన విధంగానే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఈ ఐదేళ్లల్లో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపట్టారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మెగా జాబ్‌మేళా నిర్వహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అనంతరం పలు కంపెనీలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, డీఎస్పీ గీతాకుమారి, తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మెహర్‌మణి, విద్యాసాగర్‌రావు, డాక్టర్ జనార్ధన్‌రెడ్డి, హనుమంతరావు, అబ్దుల్‌రహీం, ఆరికట్ల మస్తాన్‌నాయుడు, బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయిల్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి సర్కార్‌తోనే రైతు సంక్షేమం

● ఎమ్మెల్యే కురుగొండ్ల



సొసైటీ గోదాములను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నెల్లూరు డీసీసీబీ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్లు

దక్కిలి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కూటమి సర్కార్ రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. గురువారం ఆయన నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరావులతో కలిసి కమ్మపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సొసైటీ గోడౌన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్తవరవడిని తీసుకొస్తున్నట్లు వివరించారు. రైతులు ఆధునిక సాంకేతక పద్ధతులను అనుసరించి డిమాండ్ ఉన్న పంటలను సాగుచేస్తే మంచి లాభాలు పొందవచ్చని చెప్పారు. నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ దక్కిలిలో ఎన్‌డీసీ బ్యాంకును ఏర్పాటు చేయాలని రిజర్వు బ్యాంకుకు ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే బ్యాంకు ఏర్పాటవుతుందన్నారు. ఎన్‌డీసీ బ్యాంకు ఏర్పాటు చేస్తే రైతులకు బంగారంపై రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకొంటామని డీసీఎంఎస్ చైర్మన్ చైర్మన్ గంగోటి నాగేశ్వరావు అన్నారు. ఎన్‌డీసీ బ్యాంక్ జీఎం ఉషారాణి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎస్ నాయుడు, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ పునుగోటి విశ్వనాథ నాయుడు, మాధవాయపాళెం సొసైటీ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, స్థల దాతలు నర్రావుల ప్రకాశం నాయుడు, వేణుగోపాల్ నాయుడు, లింగసముద్రం, గొల్లపల్లి సొసైటీ అధ్యక్షులు రంగినేని రాజా, నర్రావుల భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఎమ్మెల్యే విజయశ్రీ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు

సూళ్లూరుపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.14,65,715 నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ కొద్దిమందికి మాత్రమే అందేవని సీఎం చంద్రబాబు పేదల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స తీసుకొన్న వారికి సైతం సాయం అందిస్తున్నారన్నారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవనాయుడు, అశోక్‌రెడ్డి, అలవల శ్రీనివాసులు, శెల్వం, సురేష్ నాయుడు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు జయజయరావు

కోట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): గ్రామ సభల ద్వారా గ్రామాల్లోకి వస్తున్న రెవెన్యూ అధికారులకు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దారు కటారి జయజయరావు కోరారు. మండల పరిధిలోని మద్దాలి, కేశవరం, చిట్టేడు గ్రామాల్లో గురువారం భూ సమస్యలపై గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామ సభల్లో పలు భూసమస్యలపై రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కొన్ని సమస్యలను రెవెన్యూ అధికారులు అక్కడికక్కడే పరిష్కరించారు. తహసీల్దారు జయజయరావు మాట్లాడుతూ గతంలో రెవెన్యూశాఖలో పలు మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కొన్ని ప్రక్రియలను అమలులోకి తీసుకురగా, అడంగల్, వన్‌బి, హక్కు, సాగుదారులు జాబితాలలో తప్పులు దొర్లాయన్నారు. వీటి పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్ఐ ప్రసాద్, మండల సర్వేయర్ గోపీరెడ్డి, వీఆర్వో సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

సేంద్రియ ఎరువులతో నేలకు సారం

వెంకటగిరిటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో సేంద్రియ ఎరువుల వాడకం నేల సారానికి మూలంగా మారుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు అన్నారు. గురువారం స్థానిక యాతలూరులో పీఎం ఆర్కేవీవై పథకం ద్వారా వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు, జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట లేదా ఆకు ఎరువులు, జీవన ఎరువులను కలిపి వాడితే రైతుకు ఖర్చు తగ్గుతుందన్నారు. నేలకు సారం, భూమికి ఆరోగ్యం, ఆహార భద్రతతో పాటు, ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఏవో సుజాత, సిబ్బంది గురుబ్రహ్మం, రవిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయంతో రైతుకు ఆదాయం

ఓజిలి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): సమగ్ర వ్యసాయ పద్ధతులను పాటించడం ద్వారా రైతుకు ఆదాయం అందుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వేణుగోపాలరావు అన్నారు. ఓజిలి మండలం గ్రద్దగుంటలో నిర్వహించిన పీఎంఆర్‌కేవై కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఏఈవో రవిప్రసాద్, గ్రద్దగుంట గ్రామ వ్యవసాయ సహాయకులు దనదీప్, రైతులు పాల్గొన్నారు.

వరిసాగులో మెలకువలపై రైతులకు అవగాహన

చిల్లకూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మనగారిపాళెంలో గురువారం పీఎం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ ఏవో భవానీ రైతులకు వరిసాగులో మెలకువలపై అవగాహన కల్పించారు. రైతులు సమగ్ర యాజమాన్యం పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునన్నారు. వేణుగోపాల్‌రావు, ఏడీ గోపీనాయక్, సుమతి, గాయత్రి, రవిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

వెంకటగిరిటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి ఎయిడ్స్‌పై అవగాహన కల్గి ఉండాలని నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ బాలాజీ అన్నారు. గురువారం స్థానిక విశ్వోదయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌పై సందేహాలు ఉంటే టోల్‌ఫ్రీ నెం.1097కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్లు వెంకటశేషయ్య, రాంగోపాల్, మునికుమారి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు

చిల్లకూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుకనుపూరులో వెలసివున్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. 80 రోజులకు గానూ హుండీ ద్వారా రూ.19,38,902 ఆదాయం వచ్చినట్లు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుధీర్, సురేంద్రరెడ్డి, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

ఓజిలి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఓజిలి మండలంలో రద్దయిన దివ్యాంగుల పింఛను దారులు తిరిగి తమ అర్హతలను తెలియజేస్తూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. ఈమేరకు ఆమె వివరాలను తెలిపారు. దివ్యాంగులు వారి పాత సదరమ్ సర్టిఫికెట్‌తోపాటు ప్రస్తుతం సచివాలయంలో అందజేసే సదరమ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, దరఖాస్తుతో ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు

నాయుడుపేట, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు బీఏ, బీకాం, కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ మైక్రోబయాలజీ కోర్సుల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదనశర్మ గురువారం తెలిపారు. ప్రవేశానికి ఎటువంటి ఫీజులు అవసరం లేదని, ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యం ఉంటుందన్నారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లు బాలురకు, బాలికలకు అవకాశం ఉంటుందన్నారు. ఆర్టీసీ బస్సుల ఉచిత పాసుల సౌకర్యం ఉంటుందన్నారు.

ఢిల్లీ సీఎంపై దాడి అమానుషం

నాయుడుపేట, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తాపై దాడి అమానుషమని ఆర్యవైశ్య సంఘ యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడూరు కిరణ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో ఖండించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేఖాగుప్తాపై దాడిచేయడం సామాజిక వర్గాన్ని మనోవేదనకు గురిచేస్తుందన్నారు. దేశంలో ఆర్యవైశ్యులు దాదాపు 18 శాతం ఉన్నప్పటికీ రాజకీయపరంగా సముచితస్థానం లేదన్నారు. ఉన్నవారికి కూడా రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కలిమిలి కుటుంబానికి సజ్జల పరామర్శ



కలిమిలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి

దక్కిలి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతి చెందిన దక్కిలి జడ్పీటీసీ కలిమిలి రాజేశ్వరి కుటుంబాన్ని గురువారం రాష్ట్ర వైసీపీ కో ఆర్డినేటరు సజ్జల రామకృష్ణారెడ్డి పరామర్శించారు. మండలంలోని చాపలపల్లిలో జరిగిన ఆమె వర్ధంతి సభకు సజ్జల తన సతీమణితో హాజరయ్యారు. రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, శాంప్రసాద్‌రెడ్డి, మస్తాన్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

ఉచిత క్యాన్సర్ పరీక్షలు

బాలాయపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి) తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బాలాయపల్లి సచివాలయంలో గురువారం పింక్ బస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చైతన్య బీపీ, షుగర్ పరీక్షలతో పాటు మహిళలకు రొమ్ము క్యాన్సర్, పురుషులు, మహిళలకు నోటి క్యాన్సర్ పరీక్షలు 75 మందికి నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి వెంకటరెడ్డి, సిబ్బంది తదితరులు తెలిపారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

దివ్యాంగ పింఛన్ల తొలగింపు బాధాకరం



ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

ఏర్పేడు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండలంలో దాదాపు 240 మంది దివ్యాంగ పింఛన్లు తొలగించడంతో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం ఏర్పేడు కార్యదర్శి షేక్ కరీముల్లా మాట్లాడుతూ తిరిగి వారికి అంగవైకల్యం పరీక్షలు నిర్వహించి వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా మొత్తంలో 30వేలమంది దివ్యాంగ పింఛను దారులతో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, మండల కన్వీనర్ వెంకటాద్రి, దివ్యాంగ పింఛనుదారులు పాల్గొన్నారు.

చేతి వృత్తులే మహిళలకు ఆర్థిక అండ

శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): చేతి వృత్తులే మహిళలకు ఆర్థిక అండ అని జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ అన్నారు. పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయంలో గురువారం రాస్-జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జేఎస్ఎస్ ద్వారా ప్రతి సంవత్సరం 90 బ్యాచ్‌లకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనశిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, మీనా, రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేష్, వినోద్, ముఖేష్, శబ్బు, మీనా, రాజశేఖర్, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

విషజ్వరాల నుంచి ప్రజలను కాపాడండి

ఏర్పేడు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బండారుపల్లి పంచాయతీలో మురుగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి శివకుమార్ కోరారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారి సుశీలాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు.

కులవృత్తులకు ఉచిత విద్యుత్ వెలుగులు



విద్యుత్ అధికారులతో సమావేశమైన నాయకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కుల వృత్తులకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ వెలుగులు నింపిందని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. గురువారం టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో ఏఈ నాగేశ్వరావు కలిసి ఉచిత విద్యుత్ పథకం కోసం ఏయే పత్రాలు అవసరమో తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం నేతన్నల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఈ పథకం వందశాతం అమలయ్యేలా చూడాలన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపాలెం సింగిల్ విండో ఛైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్, నాయకులు మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, నాగేష్, రమేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డికి ఘన నివాళి



శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం కర్మక్రియలు జరిగాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాముకాటుతో ఒకరి మృతి



గంగాధర్ మృతదేహం

కేవీబీపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓళ్లూరు ఎస్టీకాలనీకి చెందిన గంగాధరం(40)పాముకాటుతో మరణించాడు. ఎస్ఐ నరేష్ కథనం మేరకు.. బుధవారం రాత్రి వర్షం వస్తుండడంతో అతడు పనిచేస్తున్న రైతు పొలంలో నెల్ల పంటపై టార్పలిన్ పట్ట కప్పేందుకు వెళ్లాడు. అక్కడే ఉన్న పాము కాటేసింది. గంగాధరం తన బంధువులకు ఫోన్‌చేసి పాము కాటువేసిందని చెప్పడంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

తొలగించిన కార్మికులు తిరిగి విధుల్లోకి

రేణిగుంట ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సీఆర్ఎస్‌లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 30 మందిని డైనమిక్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ తిరిగి విధుల్లోకి తీసుకుంది. 30 మంది కార్మికులను కాంట్రాక్టర్ విధుల నుంచి తొలగించాడు. దీంతో తమను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ మద్దతులో నిరసన తెలియజేశారు. సీఆర్ఎస్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రటరీ బాబు, ఛైర్మన్ సదాశివరెడ్డి, బ్రిజర్ మునికుమార్ రాయల్, మునిరాధయ్య రైల్వే ఉన్నతాధికారులతో, కాంట్రాక్టర్లతో చర్చించారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకునేలా ఒప్పించారు.

శాస్త్రోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువైన మేధో గురుదక్షిణామూర్తికి గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అభిషేకం తర్వాత విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

ఇన్సెంటివ్ తగ్గించే కుట్రపై సీఆర్ఎస్‌లో ఆందోళన



రేణిగుంట ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ఇన్సెంటివ్ తగ్గించాలనే కుట్రను వ్యతిరేకిస్తూ క్యారేజ్ రిపేర్ షాపులో రైల్వే కార్మికులు నిరసన తెలియజేశారు. గురువారం ఉదయం ప్రధాన ద్వారం వద్ద కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాబు, మునెయ్య, సదాశివరెడ్డి, వెంకటరమణ నరేష్, ఉదయ్, మునిరామయ్య, మునికుమార్ రత్నం గంగన్న శేషన్న, పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన విధానంలో మార్పు చేయాలి



డీఈవో కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పరీక్షల నిర్వహణలో మూల్యాంకన పుస్తకాలు విద్యార్థులకు సరఫరా చేయడం అనే కొత్త విధానం బోధన సమయాన్ని హరించే విధంగా ఉందని ఏపీటీఎఫ్ నాయకులు అన్నారు. ఆ విధానం మార్చాలని గురువారం డీఈవో కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షుడు మురళీకృష్ణ, బాలసుబ్రహ్మణ్యం, మదన్‌మోహన్, వెంకటమణి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరశురామేశ్వరుడి సేవలో ప్రముఖులు

ఏర్పేడు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గుడిమల్లంలో కొలువైన పరశురామేశ్వర స్వామిని గురువారం సామాజిక సంక్షేమశాఖ కమిషనర్ లావణ్య వాణి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అలాగే దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పండితులు వంశీకృష్ణశర్మ, పవన్ యోగేంద్రశర్మలు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

టీపీ కోట రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించండి



ఎస్ఈతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పిచ్చాటూరు/ నాగలాపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నాగలాపురం నుంచి వయా టీపీ కోట మీదుగా చినపాండూరు వరకు రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజానాయక్‌ను కోరారు. గురువారం ఎస్ఈ రాజానాయక్‌తో కలసి నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. దుస్థితిలో ఉన్న రోడ్లను పరిశీలించారు. మొదట వారు నారాయణవనం మండలం పాలమంగళం చేరుకుని అరుణానదిపై 90 శాతం పూర్తయిన బ్రిడ్జిని పరిశీలించారు. ఈ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. అక్కడ నుంచి పిచ్చాటూరు మండలం రామగిరి చేరుకుని గత ఏడాది నిర్మాణం పూర్తి చేసిన వాలీశ్వర స్వామి ఆలయ రోడ్డును సందర్శించారు. ఈరోడ్డును కలెక్టర్ గ్రాంటుతో నిర్మించామని అయితే ఇప్పటి వరకు కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించలేదని, ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం నాగలాపురం చేరుకుని దుస్థితిలో ఉన్న టీపీ కోట రోడ్డును పరిశీలించారు. నాగలాపురం -చిన్న పాండూరు రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాలని తెలియజేశారు. డబుల్ రోడ్డు కోసం రూ.71 కోట్లు, సింగిల్ రోడ్డుగా నిర్మించడానికి రూ.9 కోట్లు అవసరమని రెండు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని వివరించారు. అలాగే దాసుకుప్పం బైపాస్ రోడ్డును సందర్శించారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్ 150 అడుగుల నుంచి వంద అడుగులకు కుదించి ప్రతిపాదనను సవరించి ప్రభుత్వానికి సమర్పించామని, వెంటనే సవరణ ప్రతిపాదనను ఆమోదించి పనులు చేపట్టాలని వివరించారు. ఆర్అండ్‌బీ డీఈ అమర్‌నాథ్‌రెడ్డి, ఏఈ ఇజ్రాయిల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని అంగన్వాడీల నిరసన



రేణిగుంటలో మానవహారం చేపట్టిన అంగన్వాడీలు

రేణిగుంట ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వేతనాలు పెంచాలని అంగన్వాడీలు నిరసన తెలియజేశారు. సీఐటీయూ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా గురువారం సాయంత్రం విధులు ముగించుకున్న అనంతరం అంగన్వాడీలు ఆర్టీసీ బస్టాండ్లో మానవహారం చేపట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సీఐటీయూ నాయకులు సెల్వరాజ్, సీపీఎం నాయకులు వెంకటరమణ, ఐద్వా నాయకులు ఈశ్వరి, ప్రాజెక్టు కార్యదర్శి ధనమ్మ పాల్గొన్నారు. **బుచ్చినాయుడుకండ్రిగ:** వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రమీల, కృష్ణవేణి, సుదర్శన, సువర్ణ, మంజుల, శ్యామల పాల్గొన్నారు. **పిచ్చాటూరు:** స్థానిక సీడీపీవో కార్యాలయ ఆవరణలో సీఐటీయూ నాయకులతో కలసి అంగన్వాడీలు మానవహారం చేపట్టారు. సూపర్‌వైజర్ సుమతికి వినతిపత్రాన్ని వారు అందించారు. వేతనం 21 వేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు, అంగన్వాడీలు ఇంద్రాణి, కృష్ణవేణి, కల్యాణి, ధనలక్ష్మి, పద్మ, మూడు మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): .. ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు. మండల కేంద్రంలో గ్రామస్థులు, అధికారులతో ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పుపై గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి దాని ద్వారా రీసైకిల్ చేస్తే పంచాయతీకి ఆదాయం వస్తుందన్నారు. ప్రతిరోజు గ్రామంలోని చెత్తను విధిగా సేకరించి సంపద కేంద్రానికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు సురేష్‌నాయుడు పాల్గొన్నారు.

పాఠశాలకు హాజరు కాని విద్యార్థులకు కౌన్సెలింగ్

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంఈవో -2 మునిసుబ్రహ్మణ్యం కౌన్సెలింగ్ ఇచ్చారు. మండలంలోని చిన్నపాలెం ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. కొంత మంది విద్యార్థులు చాలా రోజుల నుంచి పాఠశాలకు రాకపోవడంతో ఉపాధ్యాయులను వెంట పెట్టుకుని విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలను రోజూ బడికి పంపాలని సూచించారు.

ఆటో ఢీకొని విద్యార్థికి గాయాలు

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లమాల ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి విద్యార్థి పాండును శ్రీకాళహస్తి - తడ రోడ్డు దాటుతుండగా గురువారం ఆటో ఢీకొంది. అతడికి గాయాలయ్యాయి. పాండుకు ప్రాథమిక చికిత్స అందించి శ్రీకాళహస్తిలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. పాఠశాల దగ్గర ఉన్న రోడ్డుపై స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

ప్రతి కుటుంబానికీ వంద రోజుల పనికల్పించాలి: పీడీ



కూలీలతో మాట్లాడుతున్న పీడీ

బుచ్చినాయుడుకండ్రిగ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబానికీ వంద రోజులు తప్పకుండా పనికల్పించాలని ఉపాధి హామీ పీడీ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. మండలంలోని తిమ్మాభూపాలపురం చెరువులో జరుగుతున్న పూడిక తీత పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ నిమ్మ, జామ, జీడి మామిడి, మామిడి, థైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, జామూన్, నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్స్ గులాబీ, రోజా పూల చెట్లు, మల్లెలు, మునగ తోట వంటి తోటలను ఉపాధి పథకం ద్వారా రైతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఉపాధి ఏపీవో దేవరి పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ కుంభాభిషేకం



శంకర్‌రెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న సాయిట్రస్టు సభ్యులు

కేవీబీపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళత్తూరు గ్రామంలో వెలసిన శ్రీషిరిడీ సాయి బాబా ఆలయ పుష్కర కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు చేయించుకుని మొక్కులు చెల్లించారు. సాయిసేవా ట్రస్టు వారు మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్నదానం చేశారు. టీడీపీ నేత, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, మండల టీడీపీ నాయకులు రామాంజులునాయుడు, గోపీనాథరెడ్డి, మునస్వామియాదవ్, బీజేపీ మండలాధ్యక్షుడు గోవర్ధన్, పిల్లా టూరుకు చెందిన పద్మనాభరాజు తదితరులు సాయిబాబాకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సాయి ట్రస్టుకు చెందిన మధురెడ్డి శంకర్‌రెడ్డికి షిరిడిసాయి జ్ఞాపికను అందజేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంకేబీ ఎంటర్‌టైన్‌మెంట్ వారిచే భక్తిరంజని ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అఖిల్, జనసేన మండలాధ్యక్షుడు ధామస్, మనోహర్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు దైవ స్వరూపులు

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు దైవ స్వరూపులని ఎమ్మెల్యే బొజ్జలసుధీర్‌రెడ్డి అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి యూనిఫాం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురపాలకసంఘ సంఘంలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు రూ.7.90లక్షలతో యూనిఫాం, నిత్యావసర సరుకులు అంద జేశామన్నారు. పురపాలక సంఘ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తామన్నారు. స్వచ్ఛభారత్ పథకంలో నూతన పారిశుధ్య పరికరాలు, మిషన్లు కొనుగోలు చేయాలని పురపాలక అధికారులను ఆదేశించారు. అనుమతిలేని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక బస్టాండు నుంచి పురపాలక సంఘ కార్యాలయం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈరహదారిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. కమిషనర్ భవాని ప్రసాద్, టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయ కుమార్, నాయకులు రావిళ్ల మునిరాజానాయుడు, కాసరం రమేష్ సుబ్బయ్య, డిల్లీబాబు, గోపి పాల్గొన్నారు.

సిగరెట్, గుట్కా విక్రయాలపై నిషేధం

నాగలాపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పాఠశాల పరిసర ప్రాంతంలో సిగరెట్లు, గుట్కాల విక్రయించడం నేరమని ఎస్ఐ సునీల్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిధిలోని అన్ని దుకాణాలను శిక్షణ ఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ హనీఫ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉన్న చోట నుంచి వంద మీటర్ల పరిధిలోని దుకాణదారులు సిగరెట్లు, గుట్కాలు విక్రయించడం నేరమన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణదారులు మీద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పుత్తూరు వార్తలు

సేవా భావంతో పనిచేయాలి



గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థులు

పుత్తూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి నర్సింగ్ విద్యార్థి సేవా భావంతో కర్తవ్యంలో ప్రవేశించాలని ప్రముఖ వైద్యాధికారి డాక్టర్ ప్రభావతి కోరారు. స్థానిక కేకేసీ నర్సింగ్ కళాశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో నిబద్ధతతో పనిచేస్తామని కొవ్వొత్తుల చేసిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ యూస్టీనాలీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యార్థినులకు ఛైర్మన్ కుప్పయ్య శెట్టి సర్టిఫికెట్లు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తడుకు వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి



పుత్తూరు టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు నుంచి తిరుపతి వెళ్తున్న ఆర్టీసీ బస్సులు మండల పరిధిలోని తడుకు వద్ద ఆపాలని దళిత సంఘ నాయకులు నందయ్య డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు తడుకు వద్ద ప్రయాణికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 10 గ్రామాలకు తడుకు బస్టాప్‌గా ఉన్నారన్నారు. ఆర్టీసీ బస్సులు ఆపకుండా వెళ్లడంతో స్థానిక మహిళలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

అట్టహాసంగా సదాశివకోన పాలకవర్గ ప్రమాణ స్వీకారం



వడమాలపేట,ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సదాశివకోన సదాశివేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక వర్గం సభ్యులు గురువారం అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. సదాశివకోనలో సదాశివుడి సన్నిధిలో దేవాదాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మన్‌గా శ్రీధర్ రాజు, సభ్యులుగా సురేష్ కుమార్, మంజులాదేవి, శివకుమార్, శర్మ, రాజేశ్వరి, మునిరాజు, మునిసుబ్బయ్య, సుబ్బమ్మ, తులసమ్మ, ఎక్స్ అఫీషియో సభ్యులుగా అమర్నాథ్‌స్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీధర్ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకుమెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. అంతకుముందు ఉదయం అర్చకులు శివ, సాయి శర్మలు వేదమంత్రాలతో మహాలింగానికి రుద్రాభిషేకం చేసి శాంతి అగ్నిహోమం నిర్వహించారు.

నల్ల బ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన

పుత్తూరు, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని గురువారం భోజన విరామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నల్లబ్యాడ్జీలతో నిరసన చేశారు. బదిలీలు చేపట్టాలని, జీవో 42ను రద్దు చేయాలని, ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ నెల 28న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, వెంకటకృష్ణయ్య, సుజలలు పాల్గొన్నారు.

మామిడి రైతుకు సబ్సిడీ నగదు మంజూరు చేయాలి

పుత్తూరు టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీని వెంటనే ఇవ్వాలని సీపీఎం కార్యదర్శి వెంకటేష్ కోరారు. గురువారం మార్కెట్ యార్డులో జరిగిన మామిడి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి హరిబాబు, మామిడి రైతులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి: అంగన్వాడీలు

పుత్తూరు టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కనీసం వేతనం ఇవ్వాలని అంగన్వాడీలు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వైభవంగా శ్రీకృష్ణుడి చిత్రపటం ఊరేగింపు





పుత్తూరు టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి పురస్కరించుకుని గురువారం పుత్తూరు మండలంలోని తడుకు గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి చిత్రపటాన్ని వైభవంగా ఊరేగించారు. మధ్యాహ్నం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం యువకులు ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు.